అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



అచలగురు మాతాజీ శీలం సూర్యకాంతమాంబ సమేత
అచలగురూజీ వెంకటదాసార్యులు

సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 121 | గురువారం 05-11-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

SDU NEWS
SATHYA DEEPIKA UDAYAM
PLEASE SUBSCRIBE | SHARE | LIKE

సీఎం చంద్రబాబుతో మేజర్ జనరల్ జి.శ్రీనివాస్ భేటి



అమరావతి, సత్యదీపిక ఉదయం
తెలంగాణా- ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. సచివాలయంలో ముఖ్యమంత్రితో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఏపీ తెలంగాణా రాష్ట్రాలకు సంబంధించి స్థానిక మిలటరీ లోకల్ అథారిటీగా వివిధ అంశాలను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సైనిక దళాలకు పూర్తిస్థాయిలో సహకారం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.

భగవంత్ మాన్‌పై రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు

- పంజాబ్ సీఎం మద్యం సేవించేవారని రాహుల్ ఆరోపణ
- పార్లమెంట్‌లో ఉన్నప్పుడు ఆయన
- నిత్యం మత్తులో ఉండే సీఎం డ్రగ్స్ సమస్యను ఎలా అరికడతారని ప్రశ్న
- డ్రగ్స్ నిర్మూలిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఆప్‌పై విమర్శలు
- పంజాబ్‌లో ఏ ప్రాంతం నుంచి మాదకద్రవ్యాలను నిర్మూలించారో చెప్పాలని డిమాండ్



కరువు నుంచి రైతన్న గట్టెక్కేలా ఆదుకోండి

రాష్ట్రంలో కరువు పరిస్థితులపై కేంద్ర బృందానికి వివరించిన సీఎం చంద్రబాబు

21 జిల్లాల్లో 388 మండలాలు కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటన

సాధారణం కంటే గణనీయంగా తగ్గిన వర్షపాతం.. తీవ్రంగా దెబ్బతిన్న ఖరీఫ్ పంటలు



- వ్యవసాయరంగానికి మద్దతుగా వీబీ జీ రామ్ జీ పథకం
- డ్రాట్ కార్డుల జారీకి, జేజేఎం విస్తరణకు సహకరించాలి
- పంటల బీమా పరిహారం త్వరగా అందేలా చర్యలు
- కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి
- రాయలసీమలో తాగు, సాగునీటితో పాటు పశుగ్రాసం కొరత

కరువు నివారణకు కేంద్రం ఉదారంగా సహకరించాలని విజ్ఞప్తి

అమరావతి**సత్యదీపిక ఉదయం**

ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ రంగానికి జరిగిన నష్టాన్ని, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చేలా కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల అంచనా కోసం రాష్ట్రంలో పర్యటించిన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం (ఐఎంసీటీ) బుధవారం ముఖ్యమంత్రిని కలిసింది. ఈనెల 2, 3 తేదీల్లో రెండు బృందాలుగా కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పర్యటించిన సభ్యులు తమ కరువు అధ్యయన వివరాలు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని తీర ప్రాంతం తుఫాన్ల సమస్యతో ఇబ్బందులు పడుతుంటే మరోవైపు తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో కారణంగా రాయలసీమ సహా ఇంకొన్ని ప్రాంతాలు తీవ్ర కరవుతో అల్లాడుతున్నాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆ బృందానికి వివరించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, పంట నష్టాలు, రైతుల సమస్యలు, ప్రభుత్వం చేపడుతున్న

మిగతా 2లో

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- 2.61 కోట్ల మంది ఓటర్లు.. 31,460 పోలింగ్ కేంద్రాలు
- విధుల్లో దాదాపు 2.52 లక్షల మంది సిబ్బంది
- లింగ్ కేంద్రాల వద్ద సీసీటీవీ, వీడియోగ్రఫీతో నిరంతర పర్యవేక్షణ
- ఎన్నికల నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ

భారీ వర్షాలు, మురసు తుపాను ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్లు, ఎస్పీలతో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష

వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశం

స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు



అమరావతి, **సత్యదీపిక ఉదయం** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, స్థానిక పరిస్థితులు, మురసు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీల నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల ప్రభావం, పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, ఎన్నికల సిబ్బంది సంసిద్ధత తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. చాలా జిల్లాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టాయని, పరిమిత సంఖ్యలో కొన్ని ప్రాంతాలు మినహా మిగిలిన చోట్ల పోలింగ్ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేవని కలెక్టర్లు నివేదించినట్లు వెల్లడించారు.వాతావరణ పరిస్థితులు, స్థానికంగా నెలకొన్న పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లకు సూచించినట్లు తెలిపారు. ఎక్కడైనా ఎన్నికల నిర్వహణకు ఇబ్బందులు ఎదురైతే క్షేత్రస్థాయి అధికారుల నుంచి వాస్తవ పరిస్థితులపై సమగ్ర నివేదికలు తెప్పించుకుని, వాటి

- మిగతా 2లో పేజీలో

సీఎం సహాయ నిధికి కోటి విరాళం ఇచ్చిన విట్ సంస్థ



అమరావతి, **సత్యదీపిక ఉదయం**

ముఖ్యమంత్రి సహాయ నిధికి అమరావతిలోని వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూ. 1 కోటి విరాళాన్ని అందజేసింది. ఆ సంస్థ చైర్మన్ జి.విశ్వనాథన్ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళాన్ని అందజేశారు. అర్నబ్, మురసు తుఫాన్ల ప్రభావంతో ఏపీ తీవ్రంగా నష్ట పోయిందని, తుఫాను బాధితులకు సహకారం అందించేలా వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ విరాళాన్ని అందిస్తున్నట్టు వివరించారు. విరాళం ఇచ్చిన విట్ ప్రతినిధులను సీఎం చంద్రబాబు అభినందించారు.

బెజవాడ బరిలో బోల్తాపడ్డ ఏబీవీ!

-మేయర్ ఎన్నికల్లో చుక్కెదురు

వామపక్షాలు, కాంగ్రెస్ మద్దతుతో బరిలోకి.. ఫలితాల్లో ఘోర నిరాశ

కేవలం 12,642 ఓట్లకే పరిమితమైన మాజీ ఐపీఎస్ అధికారి

-డిపాజిట్ సైతం గల్లంతు

- విజయవాడ మేయర్ ఎన్నికల్లో మాజీ ● ఐపీఎస్ అధికారికి ఘోర పరాజయం
- వామపక్షాలు, కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ
- రాజకీయ ప్రత్యామ్నాయంగా నిలవాలన్న ప్రయత్నానికి ఓటర్ల షాక్
- 4,46,021 ఓట్లు పోలవగా.. ఏబీవీకి దక్కింది 12,642 ఓట్లే
- కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణకు భారీ ఆధిక్యం



మిగతా 2లో

విజయవాడ, **సత్యదీపిక ఉదయం** మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు రాజకీయ ప్రయోగం బెజవాడ మేయర్ ఎన్నికల బరిలో ఘోరంగా విఫలమైంది. తనకున్న అధికారిక అనుభవం, వ్యక్తిగత గుర్తింపు, రాజకీయ పార్టీల మద్దతు తనను విజయవంతమైన ప్రత్యామ్నా యంగా నిలబెడతాయని భావించిన ఆయనకు ఓటర్లు గట్టి షాక్ ఇచ్చారు. వామపక్షాలు, కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగినప్పటికీ కనీస స్థాయిలోనూ ప్రజల మద్దతు కూడగట్టుకోలేకపోయారు.

ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.



- పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీటిని వెంటనే బయటకు పంపించాలి
- వరద ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి



కరువు నుంచి రైతన్న గట్టెక్కేలా ఆదుకోండి

ఉపశమన చర్యలపై స్పష్టత లభించిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఈ ఏడాది సాధారణం కంటే గణనీయంగా తక్కువ వర్షపాతం నమోదైందని, దీర్ఘకాలిక వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఐఎంసీటీ సభ్యులకు తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, సాగునీటితో పాటు తాగునీరు, పశుగ్రాసం సమస్యలు కూడా తలెత్తాయని వివరించారు. అనంతపురం జిల్లాలో దేశంలోనే రెండో అత్యల్ప వర్షపాతం నమోదైన పరిస్థితిని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో 21 జిల్లాల్లో 388 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించామని, రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్ర సాయం కోరుతూ ఇప్పటికే మెమొరాండం సమర్పించామన్నారు. వారం రోజుల్లో కరువు పరిస్థితులపై కేంద్రానికి నివేదిక కూడా సమర్పిస్తామని సీఎం చెప్పారు.

200 రోజులకు వీబీ జీ రామ్ జీ పనిదినాలు పెంచాలి:

ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అయితే ప్రకృతి వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో మానవ వనరుల అవసరం ఎక్కువగా ఉంటుందని వివరించారు. ఈ నేపథ్యంలో వీబీ జీ రామ్ జీ పథకం కింద కనీస పనిదినాలను 200 రోజులకు పెంచి, వ్యవసాయ రంగానికి అవసరమైన పనులకు ఈ పథకాన్ని వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని కేంద్ర బృందాన్ని కోరారు. దీంతో రైతులకు మానవ వనరుల సమస్య తీరడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. కరువు పరిస్థితుల వల్ల రైతుల ఆదాయం గణనీయంగా తగ్గిపోతోందని, వ్యవసాయ రుణాల చెల్లింపులపై కూడా ప్రభావం పడుతోందని ముఖ్యమంత్రి వివరించారు.

గతంలో రాయలసీమలో పది ఎకరాల భూమి ఉన్న రైతులకు సైతం కరువు పరిస్థితుల దృష్ట్యా రేషన్ కార్డులు అందించామని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో అర్హులైన కరువు బాధిత కుటుంబాలకు డ్రాట్ కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. దీంతో కేంద్ర సహకారంతో నిత్యావసర సరుకుల ధరలు సబ్సిడీపై అందించే వీలుంటుందని చెప్పారు. అలాగే, రైతులకు రుణాల రీషెడ్యూలింగ్ వంటి ఉపశమన చర్యలు అందేలా కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జేజేఎం విస్తరణతో జల వనరుల బలోపేతం:

వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జల మట్టాలు గణనీయంగా పడిపోయాయని ముఖ్యమంత్రి తెలిపారు. అనేక ప్రాంతాల్లో అదనంగా బోర్లు వేసినా ఆశించిన ఫలితం ఉండటం లేదని వివరించారు. అందువల్ల తాత్కాలిక నీటి సరఫరా చర్యలతో పాటు శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. జల్ జీవన్ మిషన్ (జేజేఎం) పథకాన్ని మరింత విస్తరించి, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులను అభివృద్ధి చేయడం, అనుసంధానించడం వంటి సమర్థ నీటి నిర్వహణ పనులకు కేంద్రం సహకరించాలని కోరారు. కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పంటల బీమా పరిహారంతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి తెలిపారు.

అయితే, పంటల బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం లేకుండా త్వరితగతిన రైతుల ఖాతాల్లో పరిహారం జమయ్యేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. రైతులకు సకాలంలో పరిహారం అందితే తదుపరి పంటల సాగుకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతుందని వివరించారు. కరువు ప్రభావం వ్యవసాయానికే పరిమితం కాకుండా పశుసంపద, గ్రామీణ జీవనోపాధిపై కూడా పడుతున్నందున పశుగ్రాసం, తాగు...

బెజవాడ బరిలో బోల్తాపడ్డ ఏబీవీ!

మొత్తం 4,46,021 ఓట్లు పోలవగా, ఏబీవీకి కేవలం 12,642 ఓట్లు మాత్రమే లభించాయి. మరోవైపు కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ 2,65,888 ఓట్లు సాధించగా, వైసీపీ అభ్యర్థి రాయన భాగ్యలక్ష్మికి 1,35,016 ఓట్లు వచ్చాయి. ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థులతో పోలిస్తే ఏబీవీ సాధించిన ఓట్లు అత్యల్పంగా నిలిచాయి. ఎన్నికల ప్రచారంలో తన అభ్యర్థిత్వాన్ని ప్రత్యేకంగా చాటుకునే ప్రయత్నం చేసినా, ఆ ప్రచారం ఓటర్లను ప్రభావితం చేయలేకపోయింది. నగర సమస్యల పరిష్కారం, పన్నుల భారం తగ్గింపు, మెరుగైన పౌర సదుపాయాల కల్పన వంటి అంశాలను ప్రస్తావించినప్పటికీ అవి ఓట్ల రూపంలో ప్రతిఫలించలేదు. ముఖ్యంగా రాజకీయ పార్టీలకు అతీతంగా తనకు మద్దతు లభిస్తుందన్న ఆశలు కూడా ఫలించలేదు. కాంగ్రెస్, వామపక్షాల మద్దతు ఉన్నప్పటికీ ఆ పార్టీల ఓటు బ్యాంకును సైతం తనవైపు తిప్పుకోవడంలో విఫలమయ్యారు. ఒకవైపు ప్రచారంలో ప్రత్యామ్నాయ రాజకీయాల గురించి మాట్లాడుతూనే, మరోవైపు ఆ ప్రత్యామ్నాయానికి అవసరమైన ప్రజా బలాన్ని నిరూపించుకోలేకపోయారు.

కనీసం గౌరవప్రదమైన ఓట్లను కూడా సాధించలేకపోవడం ఆయన రాజకీయ ప్రయత్నానికి ఎదురైన ప్రధాన ఎదురుదెబ్బగా చెప్పవచ్చు. ఎన్నికల నిబంధనల ప్రకారం అవసరమైన కనీస ఓట్లను సాధించకపోవడంతో డిపాజిట్ కూడా కోల్పోయారు.

భగవంత్ మాన్‌పై రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు

సంగ్రూర్: పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌పై లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యక్తిగత విమర్శలు చేశారు. పార్లమెంట్‌లో ఉన్న సమయంలో భగవంత్ మాన్ మద్యం సేవించినట్లు వాసన వచ్చేదని రాహుల్ ఆరోపించారు. ప్రతిరోజూ సాయంత్రం మత్తులో ఉండే ముఖ్యమంత్రి డ్రగ్స్ సమస్యను ఎలా అరికడతారని ఆయన ప్రశ్నించారు.పంజాబ్‌లో డ్రగ్స్ నిర్మూలిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ.. రాష్ట్రంలో ఏ ప్రాంతం నుంచి మాదకద్రవ్యాలను నిర్మూలించిందో చెప్పాలని రాహుల్ నిలదీశారు. సంగ్రూర్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పంజాబ్ ప్రజల కోసం పోరాడే నాయకుడు రాష్ట్రానికి అవసరమని, ఢిల్లీ నుంచి నడిచే ప్రభుత్వం కాకుండా పంజాబ్ నుంచే పాలన సాగించే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాహుల్ పిలుపునిచ్చారు.కాగా 2019లో ఓ సభలో కేజ్రీవాల్ సమక్షంలో మద్యం మానేస్తానని భగవంత్ మాన్ ప్రకటించారు. అయితే రాజకీయ ప్రత్యర్థులు మాత్రం తనను కావాలనే మద్యానికి బానిసగా చిత్రీకరిస్తున్నారని గతంలో ఆయన ఆరోపించారు. వచ్చే ఏడాది పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అక్రమాలకు తావివ్వొద్దు

అమరావతి, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు, వీడియో రికార్డింగ్, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేసి, ఓటర్లకు భయంలేని వాతావరణం కల్పించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్ రెడ్డి, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నారాయణ మూర్తి, తదితరులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం లేళ్ల అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు, బెదిరింపులకు పాల్పడకుండా ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు అధికార కూటమికి అనుకూలంగా కాకుండా రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. నామినేషన్ల దశ నుంచి ఉపసంహరణలు, పోలింగ్, కౌంటింగ్ వరకు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవస్థలను ఉపయోగించుకున్న పరిస్థితులు కనిపించాయని, రాబోయే ఎన్నికల్లో అలాంటి చర్యలకు తావులేకుండా ఎస్ఈసీ పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు వత్తాసు పలికిన అధికారులు, పోలీసులపై న్యాయపోరాటం చేసి చట్టం ముందు నిలబెడతామని లేళ్ల అప్పిరెడ్డి హెచ్చరించారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పతనం ప్రారంభమైంది. నామినేషన్ల నుంచి స్ట్రూటినీ, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలోనూ పోలీసులను, రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం ఖూనీ చేసింది. ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెప్పుకొని ఓట్లు అడిగే ధైర్యం లేక అప్రజాస్వామిక పద్ధతులకు పాల్పడ్డారు. నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, స్ట్రూటినీలో అభ్యర్థులను తొలగించడం, పోలింగ్ రోజున రిగ్గింగ్‌కు పాల్పడటమే కాకుండా కౌంటింగ్‌లోనూ అక్రమాలకు తెగబడ్డారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు మెజారిటీలో ఉన్న చోట్ల కౌంటింగ్ నిలిపివేసి, రీకౌంటింగ్ పేరుతో ఫలితాలను తారుమారు చేసి టీడీపీ అభ్యర్థులు గెలిచినట్లు ప్రకటించుకున్నారు. ఏలూరు, డోన్, సాలూరు, గుంటూరు, ఒంగోలు, నూజివీడు, పలమనేరు తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయాలను అడ్డుకొని ఫలితాలను మార్చిన పరిస్థితులు కనిపించాయి. ఒంగోలు, విశాఖపట్నంలో పోలింగ్ శాతానికి సంబంధించి అధికారులు ప్రకటించిన లెక్కల్లోనూ వ్యత్యాసాలు ఉన్నాయి. ఈ అక్రమాలపై ఎన్నికల కమిషనర్‌ను కలిసి కౌంటింగ్ కేంద్రాల్లోని సీసీటీవీ ఫుటేజీ, బ్యాలెట్ పత్రాలను భద్రపరచాలని కోరాం. ఎన్నికల అక్రమాలకు పాల్పడిన అధికారులతో పాటు ఎన్నికల కమిషన్ బాధ్యతను కూడా న్యాయస్థానంలో ప్రశ్నిస్తాం. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ నాయకత్వంలో బాధిత అభ్యర్థుల తరఫున న్యాయపోరాటం చేస్తాం. బైండోవర్లు, అక్రమ అరెస్టులు, హౌస్ అరెస్టుల పేరుతో వైఎస్సార్‌సీపీ నాయకులను వేధించడం ఆపాలి. ఎన్నికల అధికారులు, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు భద్రత కల్పించాలి:

ఎన్నికల అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వైఎస్సార్‌సీపీ ఇప్పటికే సుమారు 15 ఫిర్యాదులు, వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలకు సంబంధించిన వీడియోలు, ఆధారాలను పెన్‌డ్రైవ్‌లలో అందించినా కమిషనర్ మౌనం వహిస్తున్నారు. నామినేషన్ల దశ నుంచి ఉపసంహరణలు, పోలింగ్, కౌంటింగ్ వరకు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవస్థలను ఉపయోగించుకున్న పరిస్థితులు కనిపించాయి.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఏరియల్ వ్యూ



అమరావతి, మురసు తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏరియల్ వ్యూ నిర్వహించారు. గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. చిలకలూరిపేట, ఒంగోలు, కొత్తపట్నం, చినగంజాం, చీరాల, బాపట్ల ప్రాంతాల్లోని తుఫాన్ నష్టాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. వివిధ ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, గ్రామాలను చుట్టి ముట్టిన నీరు, దిగ్భంధమైన రోడ్లను ఏరియల్ వ్యూ ద్వారా సీఎం పరిశీలించారు.

ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

అమరావతి,మురసు తుఫాన్, భారీ వర్షాల నేపథ్యంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, పలువురు చీఫ్ ఇంజనీర్లు (సీఈలు), సూపరింటెండింగ్ ఇంజనీర్లు (ఎస్ఈలు) ఈ టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.మురసు తుఫాన్ ప్రభావంతో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని మంత్రి నిమ్మల తెలిపారు. పర్చూరు, బాపట్ల, చీరాల, ప్రత్తిపాడు ప్రాంతాల్లో నల్లమడ, పర్చూరు డ్రైన్లు గరిష్ట నీటిమట్టానికి మించి ప్రవహిస్తున్న నేపథ్యంలో ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.భారీ వర్షాల కారణంగా పంట పొలాల్లో నిలిచిన నీటిని కెనాల్స్, డ్రైన్ల ద్వారా వెంటనే బయటకు పంపించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. బుడమేరు, ఎర్రకాలువ, గోనెలవాగు, తమ్మిలేరు, ఏలేరు నదులు, వాగులు, రిజర్వాయర్లకు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద ప్రవాహాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుల నుంచి ప్రకాశం బ్యారేజీకి 71 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోందని మంత్రి తెలిపారు. బుడమేరు క్యాచ్‌మెంట్ ప్రాంతంలో కురిసిన వర్షపు నీటిని బుడమేరు డైవర్షన్ కెనాల్ ద్వారా కృష్ణా నదిలోకి తరలిస్తున్నామని వెల్లడించారు. ప్రకాశం బ్యారేజీకి ఎగువ నుంచి వచ్చే వరద ప్రవాహాన్ని నిరంతరం గమనిస్తూ పటిష్టమైన ఫ్లడ్ మేనేజ్‌మెంట్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

గత రెండు రోజులుగా విజయవాడలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎనికేపాడు అండర్ టన్నెల్ (యూటీ) నుంచి 3 వేల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి తరలిస్తున్నామని తెలిపారు. ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి

-కూటమి పార్టీల నేతలకు చంద్రబాబు పిలుపు

అమరావతి, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి పూర్తిస్థాయిలో విజయం సాధించాలని, అన్ని స్థానాలనూ కైవసం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి సాధించిన ఘన విజయం స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. అమరావతి నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించడంపై నేతలను, కార్యకర్తలను చంద్రబాబు అభినందించారు. ఈ గెలుపు కూటమి ప్రభుత్వ బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. ప్రజలకు మనం అండగా నిలిస్తే, వారు మనతోనే ఉంటారని ఈ ఫలితాలు నిరూపించాయి. కూటమి ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని ప్రజలు గుర్తించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు వారు పట్టం కట్టారు అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కొన్నిచోట్ల ఓటమి పాలైనా, అక్కడ కూడా కూటమి రెబెల్ అభ్యర్థులే గెలిచారని, స్థానిక సమన్వయ లోపాల వల్లే కొన్ని స్థానాలు కోల్పోయామని విశ్లేషించారు.

ఈ సందర్భంగా కూటమి ఐక్యతపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మిత్రపక్షాలను గౌరవించుకోవాలని, కూటమిలోని ఏ పార్టీ అభ్యర్థి అయినా మన అభ్యర్థిగానే భావించి పనిచేయాలని హితవు పలికారు. కుటుంబంలో, పార్టీలో అభిప్రాయ భేదాలు సహజం. కానీ ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ కట్టుబడి ఉండాలి. కూటమి ఐక్యతకు భంగం కలగకూడదు. పొత్తు ధర్మాన్ని పాటించని వారిని వదులుకో వడానికి కూడా సిద్ధం అని గట్టిగా హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో సీట్లు దక్కని వారికి నామినేటెడ్ పదవుల ద్వారా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీసినా సంక్షేమాన్ని కొనసాగిస్తూనే, డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. గొడ్డలి పార్టీ హింసను ప్రేరేపిస్తోందని, ఓటమి భయంతో ప్రభుత్వంపై బురదజల్లుతోందని విమర్శించారు. వారి ఉచ్చులో పడకుండా సంయమనం పాటించాలని శ్రేణులకు సూచించారు.

ఈ టెలికాన్ఫరెన్స్‌లో జనసేన తరఫున మంత్రి నాదెండ్ల మనోహర్, ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో పాటు పలువురు కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

ఆధారంగా తగిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలింగ్ నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్ర ఎన్నికల కార్యదర్శి డా.ఏ.మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణలో సుమారు 2,52,000 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నికల విధుల నిర్వహణలో సిబ్బంది కొరత తలెత్తకుండా అవసరమైన సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం సుమారు 52,000 మంది సిబ్బంది సేవలను వినియోగించుకోనున్నట్లు వెల్లడించారు.

పశ్చిమ గోదావరి, గుంటూరు, బాపట్ల జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద వీడియోగ్రఫీని కేవలం బయటకే పరిమితం చేయకుండా, పరిస్థితులను బట్టి లోపల కూడా నిర్వహించాలని సూచించారు. అయితే, ఓటు రహస్యానికి ఎలాంటి భంగం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన చోటుచేసుకున్నప్పుడు సంబంధిత ఘటనకు సంబంధించిన దృశ్యాలను తప్పనిసరిగా రికార్డు చేయాలని ఆదేశించారు.

గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగి సుమారు 2.61 కోట్లకు చేరుకుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు, ఎన్నికల సిబ్బంది ముందస్తు ప్రణాళికతో, క్షేత్రస్థాయిలో సమన్వయంతో వ్యవహరించాలని కోరారు. మైక్రో లెవెల్ ప్లానింగ్‌తో ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ

మున్సిపల్ ఎన్నికలను ఎన్నికల కమిషనర్ మార్గదర్శకత్వంలో సమర్థవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. అదే తరహాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను కూడా ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మైక్రో లెవెల్ ప్లానింగ్ రూపొందించామని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సెక్టార్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ అవసరమైన మార్గదర్శకాలు అందిస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ మాట్లాడుతూ

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,821 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, వాటిలో 2,051 స్థానాలు ఏకగ్రీవమయ్యాయని తెలిపారు. మిగిలిన 7,770 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ స్థానాల్లో మొత్తం 18,843 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టామని తెలిపారు.

కేంద్రం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు





న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల కమిషనర్ , ఇతర ఎన్నికల కమిషనర్లకు విధి నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలపై జీవితకాలం న్యాయపరమైన చిక్కుల నుంచి రక్షణ కల్పించేలా తెచ్చిన 2023 చట్టంపై సుప్రీంకోర్టు స్పందించింది. ఆ చట్టంలోని సెక్షన్ 16పై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి అత్యున్నత ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. 2023 ప్రధాన ఎన్నికల కమిషనర్ చట్టంలోని సెక్షన్ 16 రాజ్యాంగ విరుద్ధమని సవాల్ చేస్తూ ఓ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఆ పిటిషన్‌పై భారత ప్రధాన జస్టిస్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహనాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది అరుణ్ కుమార్ అగ్రవాల్ ఈ పిటిషన్‌ను దాఖలు చేయగా, ఆయన తరపున న్యాయవాది నేహా రాథీ వాదనలు వినిపించారు. 2023 చట్టంలోని సెక్షన్ 16 ప్రకారం.. సీఈసీ, ఈసీలుగా పనిచేస్తున్న, పదవీ విరమణ పొందిన అధికారులకు, వారు తమ అధికారిక విధుల్లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి సివిల్, క్రిమినల్ చర్యల నుంచి సంపూర్ణ రక్షణ కల్పించబడింది. అయితే, ఈ నిబంధనను సవాల్ చేస్తూ పిటిషనర్ కోర్టును ఆశ్రయించారు. ఎన్నికల సంఘం ఎలాంటి అనవసర జోక్యాలు లేకుండా స్వతంత్రంగా పనిచేయడానికి రక్షణ ఎంతైనా అవసరమని, అయితే దానిని అడ్డంపెట్టుకుని వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా బ్లాంకెట్ బార్ విధించడం సరికాదని పిటిషనర్ వాదించారు. ఇతర రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తులకు వర్తించే విధంగా సదుద్దేశం అనే ప్రాథమిక పరిమితి కూడా లేకుండా ఇలా షరతులు లేని జీవితకాల రక్షణ కల్పించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు.

పలాస నియోజకవర్గంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి!

మూడు మండలాల్లో 218 పోలింగ్ కేంద్రాలు..
1.80 లక్షల మంది ఓటర్లు
1,242 మంది పోలింగ్ సిబ్బంది.. భద్రత విధుల్లో సుమారు 400 మంది పోలీసులు



పలాస, నవంబర్ 4 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్):
పలాస నియోజకవర్గ పరిధిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. వజ్రపుకొత్తూరు, మందస, పలాస మండలాల పరిధిలో మొత్తం 218 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 1,80,169 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం మూడు మండలాల్లో కలిపి 1,242 మంది పోలింగ్ సిబ్బందిని నియమించగా, శాంతిభద్రతల పరిరక్షణకు సుమారు 400 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహించనున్నారు.

మండలాల వారీగా పోలింగ్ కేంద్రాలు

వజ్రపుకొత్తూరు మండలంలో అత్యధికంగా 86 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మందస మండలంలో 85, పలాస మండలంలో 47 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో మూడు మండలాల్లో మొత్తం 218 కేంద్రాల ద్వారా పోలింగ్ నిర్వహించనున్నారు.

56 ఎంపీటీసీ స్థానాలు

నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో మొత్తం 56 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటిలో వజ్రపుకొత్తూరు మండలంలో 21, మందస మండలంలో 24, పలాస మండలంలో 11 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. మండలాల వారీగా ఎన్నికల నిర్వహణకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

1,80,169 మంది ఓటర్లు

మూడు మండలాల్లో కలిపి మొత్తం 1,80,169 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో వజ్రపుకొత్తూరు మండలంలో 76,462 మంది, మందస మండలంలో 69,197 మంది, పలాస మండలంలో 34,510 మంది ఓటర్లు ఉన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును సజావుగా వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయనున్నారు.

పోలింగ్ విధులకు 1,242 మంది సిబ్బంది

ఎన్నికల విధుల కోసం వజ్రపుకొత్తూరు మండలంలో 450 మంది, మందస మండలంలో 510 మంది, పలాస మండలంలో 282 మంది చొప్పున మొత్తం 1,242 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. వీరితో పాటు మూడు మండలాల పరిధిలో సుమారు 400 మంది పోలీసు సిబ్బంది భద్రతా విధుల్లో పాల్గొననున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల యంత్రాంగం సమన్వయంతో పనిచేయనుంది.

భారత్‌లో 1500 శాతం పెరిగిన గోల్డ్ స్మగ్లింగ్



వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ సంచలన నివేదిక
ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారైన భారతదేశంలో పసిడి దిగుమతి సుంకాలను పెంచడం ప్రతికూల పరిణామాలకు దారితీస్తోంది. పన్ను భారాన్ని తప్పించుకోవడానికి అక్రమ మార్గాలు చూసుకుంటున్న కొందరు వ్యాపారుల కారణంగా దేశంలోకి అక్రమ/అనధికారిక బంగారం ప్రవాహం రికార్డు స్థాయిలో పెరిగింది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, మూడో త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్) దేశంలోకి అనధికారిక మార్గాల్లో వచ్చిన బంగారం ఏకంగా 1500 శాతానికి పైగా పెరిగినట్లు స్పష్టమైంది.

1500 శాతం పెరుగుదల

'మెటల్స్ ఫోకస్' గణాంకాలను ఉటంకిస్తూ డబ్ల్యూజీసీ వెల్లడించిన వివరాల ప్రకారం.. గత ఏడాది మూడో త్రైమాసికంలో కేవలం మూడు మెట్రిక్ టన్నులుగా ఉన్న అనధికారిక పసిడి దిగుమతులు ఈ త్రైమాసికంలో ఏకంగా 50 మెట్రిక్ టన్నులకు చేరాయి. దిగుమతి సుంకం పెరిగినప్పుడల్లా పన్నులు ఎగవేసేందుకు స్మగ్లింగ్, ప్రైవేట్ వ్యక్తుల ద్వారా అనధికారికంగా తెప్పించే విధానాలు తీవ్రమవుతాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు, విదేశీ మారక ద్రవ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం బంగారం, వెండిపై పన్నును 15 శాతానికి పైగా పెంచిన సంగతి తెలిసిందే.

బిల్లులు లేని నగదు లావాదేవీలు

దిగుమతి పన్నుల భారం పెరగడంతో రిటైల్, హోల్‌సేల్ మార్కెట్లలో బిల్లులు లేకుండా జరిగే నగదు లావాదేవీలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. వినియోగదారులు కూడా పన్ను మినహాయింపు కోసం రసీదులు లేకుండా బంగారం కొనుగోలు చేయడానికి ప్రాధాన్యత ఇస్తుండటంతో బులియన్ మార్కెట్ కదలికలను ప్రభుత్వ అధికారులు నిఘా పెట్టడం కష్టతరంగా మారుతోంది.

పండుగల వేళ బలహీనంగా డిమాండ్

సాధారణంగా దసరా, దీపావళి, వివాహాల సీజన్ ఉండే అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో పసిడి కొనుగోళ్లు పుంజుకుంటాయి. కానీ ఈసారి అధిక ధరలు, సుంకాల ప్రభావంతో మొత్తం బంగారం డిమాండ్ మందగించే అవకాశాలు ఉన్నాయని డబ్ల్యూజీసీ తెలిపింది. వ్యాపారులు సైతం ధరల్లో రాబోయే మార్పులను గమనిస్తూ కొనుగోళ్లలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. భారతీయ కుటుంబాల సాంస్కృతిక, ఆర్థిక మూలాల్లో బంగారం భాగమైన నేపథ్యంలో పన్ను విధానాలను మరింత సరళీకృతం చేయడమో లేదా నిఘా వ్యవస్థను బలోపేతం చేయడమో చేయకపోతే అనధికారిక బంగారం మార్కెట్ దేశ రాబడికి నష్టం చేకూరుస్తుందని ఆర్థిక నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

సాయంత్రం 4లోపే ఇంటికి వెళ్లండి.. ఐటీ ఉద్యోగులకు సూచన!

హైదరాబాద్: భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఉద్యోగులు, వాహనదారులకు ప్రయాణ ఇబ్బందులు తలెత్తకుండా ఐటీ కంపెనీలు, ఇతర సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గురువారం వరకు ఐటీ సంస్థలు దశలవారీగా ముందస్తు లాగ్‌ఔట్స్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ మంగళవారం ప్రకటన విడుదల చేశారు. మధ్యాహ్నం 2 గంటల నుంచే ఉద్యోగులను విడతలవారీగా విధుల నుంచి పంపించాలని, వీలైనంత వరకు సాయంత్రం 4 గంటల్లోపే ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో రహదారులపై తీవ్ర రద్దీ ఏర్పడే ప్రమాదం ఉందని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. ఒకేసారి వేలాది మంది ఉద్యోగులు కార్యాలయాల నుంచి బయటకు వస్తే ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతుందని వివరించారు.వర్షాల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని మూడు రోజుల పాటు వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యాన్ని కూడా వినియోగించుకోవాలని ఐటీ కంపెనీలు, సంస్థలకు సూచించారు. తమ సంస్థల చిరునామా, ముందస్తు లాగౌట్ అమలు చేయనున్న సమయాలను సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు ఈ-ద్వారా తెలియజేయాలన్నారు. ఆయా సంస్థల నుంచి అందే సమాచారాన్ని బట్టి ట్రాఫిక్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసేందుకు అవకాశం ఉంటుందని పోలీసులు తెలిపారు.

బ్లడ్ బ్యాంకులపై సైబర్ దాడి.. ఏం జరిగిందంటే..



ఫ్రాన్స్ దేశంలోని పలు ప్రాంతీయ బ్లడ్ బ్యాంకులు లక్ష్యంగా చేసుకుని ఇటీవల సైబర్ దాడి జరిగింది. నవంబర్ 2న జరిగిన ఈ దాడికి సంబంధించి ఫ్రాన్స్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఫ్రెంచ్ బ్లడ్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఈఎఫ్ఎస్) అధికారిక వివరాలను వెల్లడించాయి. అయితే, అధికారులు సకాలంలో స్పందించి తగు చర్యలు తీసుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని, బ్లడ్ ప్రొడక్ట్‌లకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని స్పష్టం చేశాయి.

అసలు దాడి ఎలా జరిగింది?

అధికారిక సమాచారం ప్రకారం, ఈ సైబర్ దాడి బ్లడ్ స్టోరేజీలు, ప్లాస్మా భద్రపరిచే శీతలీకరణ (కోల్డ్-స్టోరేజ్) పరికరాల సరఫరా వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంది. హ్యాకర్లు రిఫ్రిజిరేషన్ సిస్టమ్స్‌ను నియంత్రించి ఉష్ణోగ్రతలను ప్రమాదకర స్థాయిలో విపరీతంగా పెంచేందుకు కుట్ర పన్నారు. ఒకవేళ ఈ కుట్ర విజయవంతమైతే బ్లడ్ బ్యాంక్స్‌లో నిల్వ ఉంచిన విలువైన రక్తం, ప్లాస్మా, రక్త నమూనాలు పూర్తిగా పాడైపోయేవి. నిపుణులు, సంబంధిత టెక్నికల్ టీమ్స్ అప్రమత్తమై వెంటనే అడ్డుకోవడంతో ఈ దురాగతం భగ్నమైంది. రక్త ఉత్పత్తులు, నమూనాలు సురక్షితంగా ఉన్నాయని, ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు ధ్రువీకరించారు.

అంతరాయం లేని వైద్య సేవలు

ఈ సైబర్ దాడి ఘటనపై ఫ్రాన్స్ నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీతో పాటు ఆరోగ్య మంత్రిత్వ శాఖ సంయుక్తంగా అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రక్త సేకరణ, పంపిణీ కార్యకలాపాలు ఎలాంటి అంతరాయం లేకుండా యథావిధిగా కొనసాగుతున్నాయని ఈఎఫ్ఎస్ స్పష్టం చేసింది. ఆసుపత్రులు, ఇతర ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో రోగులకు అందాల్సిన అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి ముప్పు లేదని ప్రజలకు భరోసా కల్పించింది. ప్రపంచవ్యాప్తంగా అత్యవసర మౌలిక సదుపాయాలు, హెల్త్‌కేర్ సెక్టార్‌లను టార్గెట్ చేస్తూ సైబర్ నేరగాళ్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఫ్రాన్స్‌లో బ్లడ్ బ్యాంకులపై జరిగిన ఈ తాజా దాడి వైద్య రంగంలోని సైబర్ భద్రతపై ఆందోళనలను రేకెత్తిస్తోంది.

ఓడిపోయిన ఇండియన్ అమెరికన్స్



నవంబర్ 3న జరిగిన అమెరికా మధ్యంతర ఎన్నికలలో భారతీయ-అమెరికన్ అభ్యర్థులు మిశ్రమ ఫలితాలను నమోదు చేశారు. పలు కాంగ్రెస్, రాష్ట్ర స్థాయి పోటీలలో కొందరు సత్తా చాటి నప్పటికీ, కీలకమైన రేసులలో పరాజయాలను చవిచూశారు. ప్రముఖ అభ్యర్థులలో, డెమొక్రాట్ పియా దండియా ఫ్లోరిడాలోని 22వ కాంగ్రెస్ జిల్లాలో విజయం సాధించగా, రిపబ్లికన్ వివేక్ రామస్వామి ఒహాయో గవర్నర్ రేసులో డెమొక్రాట్ అమీ ఆక్టన్ చేతిలో ఓడిపోయారు. అలాగే సుహాస్ సుబ్రమణ్యం, రో ఖన్నా, ప్రమీలా జయపాల్ , అరుణా మిల్లర్‌తో సహా పలువురు ఇతర భారతీయ-అమెరికన్ అభ్యర్థులు కూడా విజయాలు సాధించారు. ఈ మధ్యంతర ఎన్నికల్లో ఓడి పోయిన అభ్యర్థులు వివరాలు ఇలా ఉన్నాయి.

సరిత కోమటిరెడ్డి – రిపబ్లికన్ న్యూయార్క్ అటార్నీ జనరల్
రితేష్ టాండన్ – రిపబ్లికన్ కాలిఫోర్నియా 17వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్
నీరవ్ షెత్ – రిపబ్లికన్ వాషింగ్టన్ 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్
మహేష్ గనోర్కర్ – రిపబ్లికన్ నార్త్ కరోలినా 4వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్
అనిల్ కుమార్ – ఇండిపెండెంట్ మిచిగాన్ 11వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్

ఫలితాలు వెలువడని భారతీయ-అమెరికన్ అభ్యర్థులు

నవంబర్ 4 నాటికి అనేక పోటీల ఫలితాలు ఇంకా వెలువడలేదు. లాస్ ఏంజిల్స్ మేయర్ ఎన్నికలో ప్రస్తుత మేయర్ కరెన్ బాస్‌పై నిత్యా రామన్ పోటీ కూడా వీటిలో ఒకటి. ప్రాథమిక ఫలితాల్లో రామన్ 49.16%తో, బాస్ 50.84%తో వెనుకబడి ఉన్నారు.

ఫలితాల కోసం ఎదురుచూస్తున్న ఇతర అభ్యర్థులలో కాలిఫోర్నియాలోని 3వ కాంగ్రెస్ జిల్లాలో అమీ బేరా, అరిజోనాలోని 1వ జిల్లాలో అమిష్ షా, న్యూయార్క్ రాష్ట్ర సెనేట్ రేసులో లీసా కౌల్, మరియు అరిజోనాలోని 18వ రాష్ట్ర సెనేట్ జిల్లాలో ప్రియా సుందరేశన్ ఉన్నారు.

డెమొక్రాట్లకు చెందిన సందీప్ శ్రీవాస్తవ , పూజా సేథి కూడా టెక్సాస్ రాష్ట్ర ప్రతినిధుల సభ స్థానాలకు పోటీ చేస్తుండగా, రంజీవ్ పూరి మిచిగాన్ రాష్ట్ర శాసనసభలో మరోసారి పదవీకాలం కోసం ప్రయత్నించారు. శుచితా పటేల్ జార్జియాలో కౌంటీ కమిషన్ స్థానానికి పోటీ చేశారు.

బ్యాక్ అందాలతో సెగలు పుట్టిస్తున్న అలియా..



బ్యాక్ అందాలతో సెగలు పుట్టిస్తున్న అలియా.. అవుట్ ఫిట్ లో ప్రత్యేకత ఏంటో తెలుసా? ప్రముఖ బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ కూతురుగా, ప్రముఖ హీరోయిన్ సోనమ్ కపూర్ చెల్లిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది రియా కపూర్. తొలిసారి 2010లో ఐషా అనే చిత్రంతో నిర్మాతగా తన వృత్తిని ప్రారంభించింది. ఒకవైపు చిత్రాలకు నిర్మాతగా వ్యవహరిస్తూనే.. మరొకవైపు తన సోదరి సోనమ్ కపూర్ తో కలిసి ఫ్యాషన్ లైన్ రీసన్ అనే బ్రాండెడ్ దుస్తుల వ్యాపారాన్ని కూడా ప్రారంభించింది. అలాంటి ఈమె నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ స్టార్ హీరోయిన్స్ ఔట్ ఫిట్ డిజైన్లను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటుంది. ఇప్పుడు మరోసారి ఆలియా భట్ లేటెస్ట్ అవుట్ ఫిట్ ఫోటోలను తన ఇన్స్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. అలియా భట్ ధరించిన ఈ అవుట్ ఫిట్ అందరి దృష్టిని ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఇకపోతే ఈమె ధరించిన ఈ దుస్తులలో అందరి చూపు ఈమె బ్లౌజ్ పైనే పడడం గమనార్హం. అసలు విషయంలోకి వెళ్తే రా సిల్వర్ తో ఈమె బ్లౌజును చాలా చక్కగా డిజైన్ చేశారు. ఇకపోతే ఆలియా భట్ ధరించిన అవుట్ ఫిట్ విషయానికి వస్తే.. ప్రముఖ డిజైనర్ బ్రాండ్ అనావిలకీ చెందిన టూ - టోన్, డీప్ మాస్ గ్రీన్ కలర్ ప్యూర్ లెనిన్ చీర కట్టుకుంది. దీనికి కాంబినేషన్ లో డిజైనర్లు రింపిల్, హర్ ప్రీత్ రూపొందించిన కస్టమ్ మేడ్, హెవీలీ ఎంబెల్లిష్డ్ రా సిల్వర్ హాల్టర్ నెక్ బ్లౌజ్ ధరించింది. దీనిని ప్రాచీన వెండి ఆభరణాల డిజైన్లు, అలాగే రా జువెలర్స్ ఉపయోగించి చాలా వినూత్నంగా డిజైన్ చేశారు.మొత్తానికైతే డిఫరెంట్ ఔట్ ఫిట్ లో కనిపించి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది అలియా భట్.

ఖుషీజవతీఅంవఎవత్ ఇకపోతే ఈమె ఈ ప్రత్యేకమైన అవుట్ ఫిట్ ను ధరించడానికి గల కారణం విషయానికొస్తే.. ముంబైలో జరిగిన రామాయణ సినిమా ప్రీమియర్ స్క్రీనింగ్ కోసం ఈ ల్యాండ్ మార్క్ స్టైల్ ను ఈమె ఎంపిక చేసుకున్నారు. ప్రముఖ స్టైలిస్ట్ రియాకపూర్ డిజైన్ చేసిన ఈ లుక్ సాంప్రదాయ చేనేతకు సరికొత్త గ్లామర్ ను జోడించింది. రామాయణ విషయానికి వస్తే.. నితీష్ తివారి దర్శకత్వంలో నమిత్ మల్హోత్ర భారీ బడ్జెట్ లో రూపొందించిన ఇతిహాస చిత్రం రామాయణ. దీపావళి సందర్భంగా నవంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలుగా రాబోతున్న ఈ సినిమా మొదటి భాగాన్ని ఈ దీపావళికి విడుదల చేయబోతున్నారు. చేస్తామని అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే.

సినిమా న్యూస్

గ్లామరస్ లుక్స్‌తో మరోసారి హాట్ టాపిక్‌గా మారిన సమంత!

గ్లామరస్ లుక్స్‌తో మరోసారి హాట్ టాపిక్‌గా మారిన సమంత! సౌత్ ఇండియన్ లేడీ సూపర్‌స్టార్ సమంత రుత్ ప్రభు ఏది చేసినా అదొక సంచలనమే! తాజాగా ఆమె షేర్ చేసిన గ్లామరస్ ఫోటోషూట్ పిక్స్ తో పాటు 'సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ తమిళ' షోలో జరిగిన ఒక ఎమోషనల్ అండ్ స్వీట్ ఇన్సిడెంట్ ప్రస్తుతం ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. రెడ్ డ్రెస్డ్ జెట్‌ఫిట్‌లో రాయల్ లుక్‌తో మెరిసిన సమంత ఫ్యాషన్ ఎంపికలు ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు ఇలా వున్నాయి.. రాయల్ రెడ్ జెట్‌ఫిట్‌లో ఎలిగెంట్ అవతార్: తాజా ఫోటోషూట్‌లో సమంత 'నూరియా' బ్రాండ్‌కు చెందిన రెడ్ రంగు డ్రెస్డ్ ఇండో-వెస్టర్న్ గౌన్‌లో దేవకన్యలా మెరిసిపోయారు. పర్ఫెక్ట్ ఫిట్‌తో ఉన్న ఈ జెట్‌ఫిట్‌కు 'అమామా జ్యూవెలరీ' నుంచి తీసుకున్న గ్రీన్ స్టోన్ గోల్డ్ చోకర్, మ్యాచింగ్ ఇయర్ రింగ్స్ మరియు స్లీక్ బ్రాస్‌లెట్ జత చేశారు. పూజా, అమృత సింగ్ స్టైలింగ్‌లో, జుట్టును వెనక్కి ముడివేసి ఆమె ఇచ్చిన పోజులు ఫ్యాషన్ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. రాజ్‌దీప్ రణావత్ సిల్క్ కఫ్తాన్ డ్రెస్: మరో పిక్‌లో సమంత 'రాజ్‌దీప్ రణావత్' లగ్జరీ కలెక్షన్‌కు చెందిన 'ఇమామా' ప్రింటెడ్ 100% ప్యూర్ సిల్క్ కఫ్తాన్ కేప్ డ్రెస్‌లో కనిపించారు. వెయిస్ట్ దగ్గర బెల్టెడ్ టై, స్లీవ్ స్లిట్ డీటైలింగ్‌తో ఉన్న ఈ డ్రెస్ అమెకు ఎంతో కంఫర్ట్‌తో పాటు క్లాసీ లుక్‌ను అందించింది.



రజనీకాంత్ 'ధర్మన్'లో శ్రీలీల!

రజనీకాంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ధర్మన్'. యువ దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా లెజెండరీ నటుడు కమల్ హాసన్‌కు చెందిన 'రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్' మరియు 'టర్మరిక్ మీడియా' బ్యానర్లు సంయుక్తంగా ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. కొద్దికాలంగా సోషల్ మీడియాలోనూ, సినీ వర్గాలలోనూ శ్రీలీల ఈ చిత్రంలో నటిస్తారనే వార్తలు జోరుగా ప్రచారంలో ఉన్నాయి. తాజాగా మేకర్స్ ఈ ఊహాగానాలన్నింటికీ తెరదించుతూ అధికారిక ప్రకటన విడుదల చేశారు. చిత్రంలో భాగం కాబోతున్నట్లు స్పష్టం చేశారు. ఈ చిత్రంలో రజనీకాంత్ ఇప్పటివరకు చూడని విభిన్నమైన (డాక్టర్) కనిపించనున్నట్లు తెలుస్తోంది.



మూగ ప్రేమలో పవర్‌ఫుల్ 'ఇట్లు అర్జున' ట్రైలర్ టాక్

యాక్షన్ ఇందులో హీరో అర్జున్ పాత్ర చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. మాటలు రాని ఒక యువకుడిగా అనీష్ కనిపించడం విశేషం. దీఎ: వీ్రాత్ఖింమ్ముత్ష్ఠ ।ా 4 చీశీజ 2026 5:08 ూావీ గ్మాముతీవ: ఇట్లు అర్జున ట్రైలర్ టాక్: మూగ ప్రేమలో పవర్‌ఫుల్ యాక్షన్ కింగ్ నాగార్జున సమర్పణలో, దర్శకుడు వెంకీ కుడుముల నిర్మాతగా మారి తెరకెక్కించిన మూవీ ఇట్లు అర్జున. కొత్త కుర్రాడు అనీష్ హీరోగా పరిచయమవుతున్న ఈ సినిమా ట్రైలర్ ను ఎన్టీఆర్ విడుదల చేయడంతో మంచి బజ్ వచ్చింది. నవంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతున్న ఈ మూవీ ట్రైలర్ ఒక ప్రామిసింగ్ రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా సాగింది. యూత్‌ను ఆకట్టుకునే లవ్ ట్రాక్‌తో పాటు కాస్త ఇంటెన్స్ క్రైమ్ ఎలిమెంట్స్ జోడించి ట్రైలర్ ను నీట్‌గా కట్ చేశారు. ఇందులో హీరో అర్జున్ పాత్ర చాలా డిఫరెంట్‌గా కనిపిస్తోంది. మాటలు రాని ఒక యువకుడిగా అనీష్ కనిపించడం విశేషం. సైగలతోనే తన భావాలను, ప్రేయసిపై ఉన్న ఇష్టాన్ని వ్యక్తపరిచే తీరు కొత్తగా ఉంది. పద్ధతిగా ఉంటూ చదువుకునే కాలేజ్ అమ్మాయి పాత్రలో అనస్వర రాజన్ తన స్క్రీన్ ప్రెజెన్స్‌తో మెప్పించింది. మాటల్లో చెప్పలేనంత ప్రేమను కళ్లతోనే పండించే లవ్ స్టోరీ యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉంది. వీరిద్దరి మధ్య నడిచే



సన్నివేశాలు సహజంగా కుదిరాయి. ూాఖుజవతీఅంవఎవత్ కేవలం ఫీల్ గుడ్ ప్రేమకథ మాత్రమే కాకుండా కథలో బలమైన కాన్ఫ్లిక్ట్ తీసుకొచ్చారు. వేయి కోట్ల విలువైన ఒక పెన్‌డ్రైవ్ చుట్టూ తిరిగే క్రైమ్ డ్రామా సినిమాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేలా ఉంది. లోకల్ గ్యాంగులు, రౌడీలు వెంటపడటం, పోలీస్ ఛేజింగ్‌లతో యాక్షన్ డోస్ గట్టిగానే పెంచారు. ముఖేష్ రుషి, కలైయరసన్ విలనిజం ట్రైలర్‌లో ఇంటెన్స్ వైబ్‌ను తీసుకొచ్చింది. అసలు ఆ పెన్‌డ్రైవ్ సమస్యలోకి హీరో ఎలా వచ్చాడనేది ఆసక్తి రేపుతోంది. దర్శకుడు మహేష్ ఉప్పల రాసుకున్న స్క్రిప్ట్‌లో రొమాన్స్, యాక్షన్, సస్పెన్స్ మూడ్స్‌ను చక్కగా బ్యాలెన్స్ చేసినట్లు కనిపిస్తోంది. మొదటి సినిమాతోనే ఇలాంటి సవాలుతో కూడిన మూగ పాత్రను ఎంచుకుని అనీష్ మంచి సాహసమే చేశాడు. ఛేజింగ్ సీన్లలో చూపించిన ఎనర్జీ, ఎమోషనల్ సీన్లలో ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ ఒక కొత్త నటుడిలా కాకుండా చాలా కాన్ఫిడెంట్‌గా అనిపించాయి. డైలాగ్స్ లేకపోయినా తన బాడీ లాంగ్వేజ్‌తోనే క్యారెక్టర్‌ను నడిపించేందుకు బాగానే కష్టపడ్డాడు. టెక్నికల్ పరంగా చూస్తే తమన్ అందించిన నేపథ్య సంగీతం ఈ ట్రైలర్‌కు పెద్ద అసెట్‌గా నిలిచింది.

గోల్డెన్ టచ్‌తో బ్లాక్ అవుట్‌ఫిట్..



కీర్తి సురేష్ లుక్‌లో ఆ క్లాసే వేరు! టాలీవుడ్ లో తన అందం అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసే నేషనల్ అవార్డ్ విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేష్ ఎప్పుడూ తన ప్రత్యేకమైన ఫ్యాషన్ సెన్స్‌తో ఆకట్టుకుంటూనే ఉంటారు. తాజాగా ఆమె నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'అక్క' ప్రమోషన్లలో భాగంగా షేర్ చేసిన వింటేజ్-ఇన్స్పైర్డ్ లుక్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. బ్లాక్ అండ్ గోల్డెన్ కాంబినేషన్‌లో కీర్తి ప్రదర్శించిన రాయల్ స్టైలింగ్ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. రామ్ మంగో డిజైనర్ వేర్‌లో రాయల్ లుక్: ప్రముఖ సెలబ్రిటీ స్టైలిస్ట్ మోహిత్ రాయ్ ఆధ్వర్యంలో కీర్తి సురేష్ ఈ స్టన్నింగ్ లుక్‌ను క్యారీ చేశారు. ప్రసిద్ధ లేబుల్ 'రామ్ మంగో' బ్రాండ్‌కు చెందిన స్లీక్ బ్లాక్ హై-నెక్ బ్లౌజ్, దానికి మ్యాచింగ్‌గా గోల్డెన్ ఫ్లోరల్ ఎంబ్రాయిడరీతో కూడిన లాంగ్ ఫ్లోయింగ్ స్కర్ట్‌లో కీర్తి ఎంతో అందంగా మెరిసిపోయారు. దీనికి తోడు ఓపెన్ గోల్డెన్, ఆలివ్ జాకెట్ ఈ జెట్‌ఫిట్‌కు మరింత ఎగ్జిటివ్ లుక్‌ను తెచ్చిపెట్టింది. ూాఖుజవతీఅంవఎవత్ రౌండ్ సన్‌గ్లాసెస్, లాంగ్ బ్రెయిడ్ హైలైట్: ఈ ట్రెండీ అవుట్‌ఫిట్‌కు తగినట్లుగానే ఆమె యాక్సెసరీస్ కూడా చాలా పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యాయి. లుక్‌కి మరింత షార్ప్ ఎడ్జ్ తెచ్చేందుకు రౌండ్ సన్‌గ్లాసెస్ ధరించగా, అపలా బై సుమిత్ర బ్రాండ్‌కు చెందిన సున్నితమైన గోల్డ్ జ్యువెలరీ సాఫ్ట్ గ్లీమ్‌ను ఇచ్చింది. ఇక తేజి సింగ్ అందించిన లాంగ్ బ్రెయిడ్ హెయిర్‌స్టైల్, అఫూ జైన్ చేసిన పర్ఫెక్ట్ మేకప్ ఈ వింటేజ్ స్టైల్‌ను ఎంతో పాలిష్డ్‌గా మార్చేశాయి.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

Regd.No.197/2012

SRI SAI VRUDDHA ASHRAMA WELFARE SOCIETY

జాతీయ తెలుగు దినపత్రిక

సత్య దీపిక

ఉదయం


www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి

చక్రపాణి మరణం తీరని లోటు సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాదు , సత్యదీపిక ఉదయం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ చైర్మన్ డాక్టర్ ఏ. చక్రపాణి మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసనమండలిని పునరుద్ధరించిన అనంతరం తొలి చైర్మన్‌గా డాక్టర్ చక్రపాణి ఎంతో నిబద్ధతతో పనిచేశారని గుర్తుచేసుకున్నారు. పార్లమెంటరీ సంప్రదాయాల పట్ల అపారమైన గౌరవం కలిగిన చక్రపాణి చైర్మన్‌గా నిష్పక్షపాతంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దాదాపు ఐదు దశాబ్దాల ప్రజా జీవితంలో అంకితభావంతో ఆయన ఎన్నో సేవలందించారని కొనియాడారు. డాక్టర్ చక్రపాణి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ, ముఖ్యమంత్రి తన ప్రగాఢ సంతాపాన్ని,సానుభూతిని తెలియజేశారు.





గ్లోబల్ హైదరాబాద్ నిర్మాణంలో యాదవుల భాగస్వామ్యం కీలకం!

- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం - అభివృద్ధి సంకల్పానికి యాదవుల సంపూర్ణ సహకారం అవసరం - రాష్ట్ర ప్రగతిలో అన్ని వర్గాల భాగస్వామ్యం ఉండాలి - యాదవుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- సీఎం రేవంత్‌రెడ్డి

6లో

భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి: కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

జిల్లాలోని నార్నూర్ మండలంలో కొనసాగుతున్న సమగ్ర భూముల రీ-సర్వే, ఎన్‌మెంట్ సర్వే పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం నార్నూర్ మండలంలోని గంగాపూర్ (జి) గ్రామంలో రీసర్వే ప్రక్రియను ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి



అధికారులకు దిశనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూముల రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గంగాపూర్, మాదాపూర్, ఖైర్దట్వా, సోనాపూర్ గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియను తలపెట్టగా, ప్రస్తుతం గంగాపూర్ పరిధిలో సర్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఈ రీ-సర్వేలో భాగంగా ఇప్పటివరకు 6 కిలోమీటర్ల మేర హద్దుల గుర్తింపు పూర్తయిందనీ తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా కలెక్టర్ స్వయంగా గంగాపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 2 భూములను, గ్రామ కంఠాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రోవర్ పరికరం పని విధానం, బౌండరీ హద్దులు ఎలా నిర్ధారించారు, డేటా ఫీడింగ్ సక్రమంగా జరుగుతుందా లేదా అనే అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు అందజేశారు. ప్రభుత్వ భూములకు తొలి ప్రాధాన్యతనిచ్చి సర్వే పూర్తి చేసి, అన్ని వివరాలు డేటాను జాగ్రత్తగా సేవ్ చేసుకోవాలని స్పష్టం చేశారు.ఈ ప్రక్రియలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, తహసిల్దార్ రాజలింగు, ఎంపిడిఓ పుల్లయ్య, సర్పంచ్ ఉష, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జయరాం, సర్వేయర్లు, ఇతర అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన

వసతులు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి , సత్యదీపిక ఉదయం:

జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, భోజన శాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంట శాల, భోజన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. మండలంలోని మల్లిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల

నిర్మాణాలను పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, బోధనా తీరును పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న వి.ఓ. భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన వసతులు కల్పించేలా నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు.అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవల నిర్వహణను పరిశీలించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, పూర్తయిన భోజనశాలను పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, వంటశాల నిర్వహణ, ఇతర సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు వేదికలో ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహిస్తున్న వి బి జి రామ్ జి శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. శిక్షణలో పాల్గొన్న సిబ్బందికి అందిస్తున్న అవగాహన, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో భీమిని మండల తహసిల్దార్ బికర్ణదాస్, కన్నెపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల యూనిఫాంలపై ఫీడ్‌బ్యాక్ సేకరణకు

సీఎం ఆదేశం

హైదరాబాదు,సత్యదీపిక ఉదయం :

విద్యార్థులకు అందించిన స్కూల్ యూనిఫాంలపై పిల్లల నుంచి అభిప్రాయాలు (ఫీడ్‌బ్యాక్) సేకరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యార్థుల నుంచి అభిప్రాయాలు (ఫీడ్‌బ్యాక్) సేకరించడం వల్ల భవిష్యత్తులో ఎక్కువ మంది విద్యార్థులు కోరుకునే రంగులు,డిజైన్లకు ప్రాధాన్యమివ్వచ్చని ముఖ్యమంత్రి ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో వివిధ శాఖల పరిధిలోని ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు, కిట్ల పంపిణీపై సమీక్షించారు.గతంతో పోలిస్తే ఎంతో నాణ్యమైన యూనిఫాంలు, ఆకర్షణీయమైన రంగులు,డిజైన్లతో అందజేశామని తెలిపారు. యూనిఫాంలతో పాటు టైలు,బెల్టులు,ఐడీ కార్డులు,షూలు, సాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, కార్పెట్లు, స్కూల్ బ్యాగుల పంపిణీ దాదాపు పూర్తయిందని సమావేశంలో అధికారులు తెలియజేశారు.ఒకట్రెండు సంస్థల పరిధిలో కొన్ని వస్తువుల పంపిణీ 95శాతం వరకు పూర్తయిందని వివరించగా,ఆ వస్తువుల పంపిణీని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.వచ్చే ఏడాదికి విద్యార్థులకు అందజేసే యూనిఫాంలు, ఇతర సామగ్రికి సంబంధించి



రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యార్థుల నుంచి అభిప్రాయాలు (ఫీడ్‌బ్యాక్) సేకరించడం వల్ల భవిష్యత్తులో ఎక్కువ మంది విద్యార్థులు కోరుకునే రంగులు,డిజైన్లకు ప్రాధాన్యమివ్వచ్చని ముఖ్యమంత్రి ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో వివిధ శాఖల పరిధిలోని ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు, కిట్ల పంపిణీపై సమీక్షించారు.గతంతో పోలిస్తే ఎంతో నాణ్యమైన యూనిఫాంలు, ఆకర్షణీయమైన రంగులు,డిజైన్లతో అందజేశామని తెలిపారు. యూనిఫాంలతో పాటు టైలు,బెల్టులు,ఐడీ కార్డులు,షూలు, సాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, విధివిధానాలను (ఎస్‌వోపీ) ఇప్పుడే రూపొందించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందజేసే వస్తువుల జాబితా రూపకల్పన నుంచి, టెండర్లు, సరఫరా, అందజేత వరకు ప్రతిదీ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని చెప్పారు. పాఠశాలలు తెరిచిన రోజునే మొత్తం వస్తువులు అందేలా ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఈ సమీక్షలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్, సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి ఘోష్ ,రాష్ట్ర గిరిజన, వెనుకబడిన తరగతుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు

అదిలాబాదు జిల్లా కలెక్టర్ రాజర్షిషా

మెనూ ప్రకారం భోజనం అందించాలి

అదిలాబాదు టౌన్, సత్యదీపిక ఉదయం:

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు



మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. బుధవారం నార్నూర్ మండలం గంగాపూర్(జి) గ్రామంలో గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని విద్యార్థుల హాజరు శాతం, మౌలిక వసతులను పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి బోధనా ప్రమాణాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాషా నైపుణ్యాలను కలెక్టర్ పరిశీలించి అభినందించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలోని బోర్ వద్ద ఇంకుడు గుంత నిర్మించాలని ఆదేశించారు. అంతకుముందు గ్రామస్థులు పాఠశాల ఆవరణలో ప్రహరీగోడ నిర్మించాలని, నూతన అంగన్వాడీ భవనం మంజూరు చేయాలని కోరగా, ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, తహసిల్దార్ రాజలింగు, ఎంపిడిఓ పుల్లయ్య, ఉపాధ్యాయురాలు శోభా, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



నీటి సంరక్షణ చర్యలలో ప్రజలు

భాగస్వాములు కావాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

ఎల్ నినో కారణంగా రాబోవు కాలంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొనే అవకాశం ఉన్నందున నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని దండేపల్లి మండలంలో వివిధ గ్రామాలలో పర్యటించి వి బి జి రామ్ జి పథకంలో నీటి సంరక్షణ చర్యలు, అభివృద్ధి పనుల నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నీటి నిల్వకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి సంరక్షణ చర్యలు పెద్ద ఎత్తున చేపట్టాలని తెలిపారు. వి బి జి రామ్ జి క్రింద ఇంకుడు గుంతలు, నీటి తొట్టెలు, నీటి కుంటలు, పంట కుంటలు, వాననీటిని ఒడిసి పట్టే





పైకప్పు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణం వంటి నీటిని నిల్వ చేసే పనులకు ప్రాధాన్యత ఇచ్చి, అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ కూలీలతో పనులు చేయించాలని సూచించారు.రెబ్బనపల్లి గ్రామంలో వ్యవసాయ కుంటను శత్రు స్థాయిలో పరిశీలించి, పనులలో నిమగ్నమై ఉన్న 50 మంది కూలీలతో మాట్లాడి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. కూలీ వేతనం, పెన్షన్ దరఖాస్తులు, త్రాగునీరు, సౌకర్యాలు కల్పన అంశాలపై సమీక్షించారు. లింగాపూర్, మాకూలపేట్ గ్రామాల పరిధిలోని అటవీ భూములలో చేపట్టిన ఖండిత కందకాల పనులను పరిశీలించి కూలీలతో వారి సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

మిగితా...6లో

పోటీ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమై లక్ష్యాన్ని సాధించాలి: కలెక్టర్ రాజర్షిషా



అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

గిరిజన యువత పట్టుదలతో చదివి పోలీసు ఉద్యోగాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖ, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉట్నూర్‌లోని యూత్ ట్రైనింగ్ సెంటర్ లో పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రిలిమినరీ పరీక్షల అభ్యర్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రాజెక్టు అధికారి మంద మకరందు, ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్‌తో కలిసి ఆయన ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి సరైన మార్గదర్శకత్వం, నిత్యం ప్రాక్టీస్ చేయడం ఎంతో కీలకమని తెలిపారు. అభ్యర్థులు తమ బలహీనతలను గుర్తించి, నిపుణుల సహాయంతో వాటిని అధిగమించాలని సూచించారు. డిసెంబర్ 20 నాటికి జరగబోయే పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున, అభ్యర్థులు పరీక్షా విధానం, ప్రశ్నపత్రం సరళి, సిలబస్, మార్కుల విభజనపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. సమయపాలన పాటిస్తూ రోజువారీ చదువును ఎలా



కొనసాగించాలి, గత ప్రశ్నపత్రాలను ఎలా సాధన చేయాలి అనే అంశాలపై విలువైన సూచనలు చేశారు. అభ్యర్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి లక్ష్యాన్ని సాధించాలని, అందుబాటులో ఉన్న శిక్షణా వనరులను సద్వినియోగం చేసుకొని గిరిజన యువత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు కలెక్టర్, ప్రాజెక్టు అధికారి, సబ్ కలెక్టర్ చేతుల మీదుగా నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఆ తర్వాత వైటీసీలోని కంప్యూటర్ ల్యాబ్‌లను కలెక్టర్ పరిశీలించి, విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగభూషణం, వైటీసీ సిబ్బంది, ఫ్యాకల్టీ కార్తీక్, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ చర్యలలో ప్రజలు భాగస్వాములు కావాలి


జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య

మొదటి పేజీ తరువాయి...

మిషన్ భగీరథ క్రింద త్రాగునీటి సరఫరా సమస్య అధికారి దృష్టికి తీసుకురాగా అప్పటికప్పుడు ఫోన్ ద్వారా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫోన్ చేసి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమర్పించి మేట్లకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. వి బి జి రామ్ జి పథకం క్రింద ఉన్నటువంటి వివిధ రకాల పనులను ఉపయోగించుకోవాలని, గ్రామాలలో పెద్ద ఎత్తున నీటి సంరక్షణ పనులు చేపట్టాలని, ప్రతి గ్రామంలో కూడా కనీసం 50 నుండి 60 మందికి తగ్గకుండా కూలీలు ప్రతిరోజు ఉపాధి హామీ పనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



అంతకుముందు గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పుష్కర్ ఘాట్ ను సందర్శించి పనులను పరిశీలించారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గూడెంలోని జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడి వారికి కల్పిస్తున్న సౌకర్యాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెబ్బనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్



నిర్మాణ పనులను పరిశీలించారు. వెల్గనూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను పరిశీలించారు. ద్వారక గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యాబోధన అంశాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారంతో పాటు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించబడిన మ్యాజిక్ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణాలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్ అచ్యుత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ,

ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు

మంచిర్యాల,నవంబర్ 4, సత్యదీపిక ఉదయం :

జిల్లాలో కొనసాగుతున్న రీ సర్వే పనులు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్



(రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియలో నిర్దేశించిన పనులను వేగవంతం చేసి, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, కార్యాలయ పనులపై సమీక్ష నిర్వహించారు. జి.ఓ. ఎం.ఎస్. నం. 76, 59, 58 క్రింద చేపడుతున్న భూముల క్రమబద్ధీకరణ పనుల పురోగతి, ఎస్ఐఆర్ ప్రక్రియని పరిశీలించి వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ భారతి దరఖాస్తులు, మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన పెండింగ్ ధ్రువపత్రాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ దరఖాస్తుదారులకు నిర్దిష్ట సమయంలోగా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


వికసిత్ భారత్ - 2047లో

ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

- రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

మంచిర్యాల,నవంబర్04, సత్యదీపిక ఉదయం :

వికసిత్ భారత్ - 2047లో భాగంగా దేశ నిర్మాణంలో యువతను భాగస్వామ్యం చేసి వారి ఆలోచనలు తెలుసుకొనే కార్యకరమంలో భాగంగా మంచిర్యాల పట్టణం మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన యువ కాంక్లేవ్ లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశయం మేరకు 2047 కల్ల భారత దేశం ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండాలంటే ఎలాంటి ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని దేశ అభివృద్ధి కోసం విద్యా, ఉపాధి, పరిశ్రమల స్థాపన , వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు పై యువత తమ అభిప్రాయాలను తెలియజేయడం జరిగింది. భారత దేశాన్ని వికసిత్ భారత్ గా అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రఘునాథ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అమీరిశెట్టి రాజ్ కుమార్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఆకుల అశోక్ వర్ధన్, సత్యనారాయణ, కమలాకర్ రావు, రాకేష్ రెన్వ, బింగి ప్రవీణ్, తరుణ్ సింగ్, కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు



గ్లోబల్ హైదరాబాద్ నిర్మాణంలో యాదవుల భాగస్వామ్యం కీలకం!

- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం - అభివృద్ధి సంకల్పానికి యాదవుల సంపూర్ణ సహకారం అవసరం - రాష్ట్ర ప్రగతిలో అన్ని వర్గాల భాగస్వామ్యం ఉండాలి - యాదవుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది - సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,సత్యదీపిక ఉదయం

హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేయడంలో ప్రభుత్వ సంకల్పానికి యాదవుల సంపూర్ణ సహకారం ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కోరారు. మూసీ పునరుజ్జీవనం, మెట్రో రైలు విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులతో మరింతగా అభివృద్ధి సాధించి, దేశంలోనే ఆదర్శనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని అన్నారు. హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో పెద్దఎత్తున నిర్వహించిన శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడుతూ యాదవ సోదర సోదరీమణులందరికీ హైదరాబాద్ సదర్ ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ నగరాభివృద్ధిలో యాదవ సోదరుల కృషి ఎంతో ఉందన్నారు. దేశంలో ఎక్కడి నుంచి ఏ పని కోసమైనా నగరానికి వచ్చిన వారందరినీ యాదవ సోదరులు ఆదరించి అక్కున చేర్చుకున్నారని అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో, ఇక్కడ శాంతి భద్రతలను కాపాడటంలో యాదవుల పాత్ర ఎంతో ఉందని ప్రశంసించారు. హైదరాబాద్ నగరం జాతీయస్థాయిలో పేరు ప్రతిష్ఠలను సాధించి అభివృద్ధి చెందిన నగరంగా నిలబెట్టడంలో యాదవ సోదరులు కష్టపడాలని తెచ్చారని వ్యాఖ్యానించారు. మొట్టమొదటిసారిగా కులగణన చేసి దేశానికి మార్గదర్శకంగా నిలబడ్డామని చెబుతూ, ఎవరెంత మేరకు ఉంటే అంత శాతం వాటా కల్పించాలన్న లక్ష్యంతో కులగణన చేశామని అన్నారు. యాదవులకు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించామన్నారు. ఈశ్వరమ్మ యాదవ్‌కి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి పాలకమండలి



సభ్యురాలిగా నియమించడమే కాకుండా యాదగిరిగుట్ట గోశాల బాధ్యతలను కూడా అప్పగించామని తెలిపారు. ఈ సదర్ ఉత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్, బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్,ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్,మల్లు రవి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎంపీ ధర్మేంద్ర యాదవ్ , పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, పలువురు ప్రజాప్రతినిధులు, శ్రీకృష్ణ సదర్ సమ్మేళన్ ఉత్సవ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, వివిధ రాష్ట్రాలకు చెందిన యాదవ ప్రతినిధులు పాల్గొన్నారు.

దండారి దర్బార్ ఉత్సవాల్లో పాల్గొన్న

మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, నవంబర్ 04, సత్యదీపిక ఉదయం :

కాసిపేట మండలంలోని దేవాపూర్ సల్పల వాగు ప్రాంతంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన దండారి దర్బార్ ఉత్సవాల్లో బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ సోదరులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని వారి సంప్రదాయాలు, సంస్కృతి, కళా వైభవాన్ని ఆస్వాదించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు తరతరాలకు కొనసాగాలని, గిరిజనుల ఆచార వ్యవహారాలు, కళారూపాలు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సాంప్రదాయ ఉత్సవాల్లో ఆదివాసీ సోదరులతో కలిసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల అధ్యక్షుడు రమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ సోదరులు పాల్గొన్నారు.



ఆగ్రో ఫారెస్ట్రీ పంటలపై అవగాహన

తాండూరు, నవంబర్ 04 ,సత్యదీపిక ఉదయం

బెల్లంపల్లి మండలం కన్నాల రైతు వేదికలో బుధవారం ఉద్యాన శాఖ ద్వారా ఆగ్రో ఫారెస్ట్రీ పంటలపై అవగాహన రైతు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఉద్యాన



అధికారి అర్చన మాట్లాడుతూ.. అటవీ పంటల సాగు శ్రీగంధం, టేకు, సరుగుడు, యూకలిప్టస్, మునగ మొదలగు సాగు విధానం వాటి యాజమాన్యం, ప్రభుత్వం అటవీ పంటలైన వెదురు సాగుకు అందిస్తున్న సబ్సిడీలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి మాట్లాడుతూ. ఎల్నినో కరువు పరిస్థితుల్లో తక్కువ నీటితో సాగు చేసే పంటల్ని పండించాలని సూచించారు. ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య మాట్లాడుతూ. ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న సబ్సిడీలను డ్రిప్, స్ప్రింక్లర్, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మునగ, టేకు, సరుగుడు, చెట్లను నాటుకోవాలని అన్నారు. అనంతరం కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ మహేశ్ మాట్లాడుతూ అటవీ పంటల ప్రాముఖ్యాన్ని వివరించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భీమా రాజేష్ మాట్లాడుతూ అటవీ పంటలను అమ్మడానికి తీసుకోవాల్సిన అనుమతులను వివరించారు. ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్, ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్ రైతులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు

రెండు రోజుల అవగాహన

తాండూరు, నవంబర్ 04, సత్యదీపిక ఉదయం

డిజిటల్ సర్టిఫికేట్ కాంపెయిన్ 5.0 కార్యక్రమంలో భాగంగా విశ్రాంత సింగరేణి ఉద్యోగులకు రెండు రోజుల పాటు గోలేటి జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో సి ఎం పి ఎఫ్, సీపీఆర్ ఎంఎస్ రినివల్ చేసుకోవడం పై అవగాహన కల్పించనున్నట్లు జనరల్ మేనేజర్ ఎం .రమేష్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఇప్పటివరకు విశ్రాంత



ఉద్యోగులు పెన్షన్ రినివల్ కోసం జీవన్ ప్రమాన్ , వైద్యసేవల కోసం హెల్త్ కార్డు రినివల్ ను మీసేవ కేంద్రాల్లో మాత్రమే చేసుకుంటున్నారు. కాగా ఇప్పటినుండి మీసేవా కేంద్రాల్లో మాత్రమే కాకుండా ఇంట్లో తమ ఫోన్ లోనే రినివల్ చేసుకోవడం పై ఈ నెల16, 17 వ తేదీలో ఉధయం 10 గంటల నుండి మధ్యాన్నం 1 గంట వరకు సిఎం పి ఎఫ్, సింగరేణి అధికారులు అవగాహన కల్పించనున్నారు.విశ్రాంత సింగరేణి ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఏడాది ఇంటివద్దనే సి.ఎం.పిఎఫ్,సి.పి.ఆర్.ఎం.ఎస్., రినివల్ చేసుకోవడం నేర్చుకోవాలని ఆయన కోరారు. అవగాహన కార్యక్రమానికి వచ్చే వారు ఆధార్, జీవన్ ప్రమాన్,సీపీఆర్ఎంఎస్ ప్రతులను తమవెంట తీసుకువస్తే వెంటనే రినివల్ చేస్తారని జి ఎం తెలిపారు.

కష్ట కాలంలో మా అధికారులే మా శ్రేయోభిలాషులు.
- వరద డ్రైనేజ్ నీటితో ఇబ్బందులు పడుతున్న వృద్ధ దంపతులకు ఆసరా

కాకినాడ,నవంబర్ 4, సత్య దీపిక ఉదయం :

కాకినాడ సిటీ గోడారిగుంట నందు వరద నీరు ఎక్కువగా ఉండడంతో అక్కడికి సహాయ కార్యక్రమాల కోసం కాకినాడ సిటీ జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్



తోట సుధీర్ ఆదేశాలతో వెళ్లిన సమయంలో, మూడుగుళ్ల జంక్షన్ నందు నివాసం ఉంటున్న వృద్ధ దంపతులు వరద నీరు తమ నివాసం లోకి వస్తుంది అని, తగిన సహాయం చేయమని అధికారులను కోరగా తక్షణమే స్పందించిన కాకినాడ రెవెన్యూ అధికారులు మల్లిబాబు అర్బన్ ఎం ర్ ఓ వి.జితేంద్ర మున్సిపల్ హెల్త్ ఎం ఛ్ ఓ డాక్టర్ పృథ్వి చరణ్ ఫైర్ స్టేషన్ అడిషనల్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ లివి.సుబ్బారావు మరియు సిబ్బంది తక్షణమే విచ్చేసి దంపతులకు సహాయ కార్యక్రమం చేసి వారి ఆశీస్సులు అందుకున్నారు. అధికారులందరికీ పేరు పేరున ధన్యవాదాలు.

ప్రభుత్వ కార్యాలయాల డిజిటలైజేషన్‌పై
ఉద్యోగులకు మూడు రోజుల శిక్షణ

మహబూబ్‌నగర్,సత్యదీపిక ఉదయం :

ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, ఉద్యోగుల పనితీరు



సామర్థ్యం పెంపొందించడంతో పాటు పేపర్‌లెస్ పాలనను ప్రోత్సహించేందుకు ఉద్యోగులకు డిజిటల్ విధానాలపై శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల డిజిటలైజేషన్‌లో భాగంగా నవంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె ప్రారంభించారు.ఈ శిక్షణలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు



eHRMS,E SANCTIONS WAMIS,, ఐఎఫ్ఎంఐఎస్ (IFMIS) తదితర డిజిటల్ మాడ్యూల్స్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డి.ఆర్.ఓ ఎ. నిర్మల మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ డిజిటల్ వ్యవస్థలోకి తీసుకువచ్చి పేపర్‌లెస్ కార్యాలయాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఉద్యోగులందరికీ డిజిటల్ విధానాలపై శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. డిజిటల్ వ్యవస్థ ద్వారా ఉద్యోగుల పనితీరు సామర్థ్యం పెరగడంతో పాటు పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం మెరుగుపడతాయని అన్నారు.గతంలో కార్యాలయాల్లో ఒకరి నుంచి మరొకరికి ఫైళ్లను కాగితాల రూపంలో పంపించాల్సి వచ్చేదని, ప్రస్తుతం డిజిటల్ విధానం ద్వారా ఉద్యోగులు తమ స్థానాల్లోనే ఉండి ఫైళ్లను ఒకరి నుంచి మరొకరికి ఆన్‌లైన్‌లో పంపించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. దరఖాస్తులు, ఫైళ్ల ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి కూడా ఈ వ్యవస్థ దోహదపడుతుందని తెలిపారు.నవంబర్ 15 నుండి అన్ని ప్రభుత్వ శాఖల్లో పేపర్ లెస్ విధానం అమలు కానుందని తెలిపారుప్రతి ప్రభుత్వ శాఖకు సంబంధించిన విధులు, అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక డిజిటల్ మాడ్యూల్స్ రూపొందించినట్లు చెప్పారు. రెవెన్యూ శాఖలో పంచనామాలు, మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర సేవలకు సంబంధించిన కార్యకలాపాలు, ఇంజినీరింగ్ శాఖలో ఆ శాఖకు సంబంధించిన పనులు ,అని ప్రభుత్వ శాఖల పరిధిలోనే డిజిటల్ విధానంలో నిర్వహించుకునేలా వ్యవస్థను రూపొందించినట్లు తెలిపారు. ఉద్యోగులందరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని డిజిటల్ విధానాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి,జిల్లా ట్రెజరీ అధికారి బి.శ్రీనివాస్,పి. ఏ .ఓ .వి.ఎస్ చంద్రశేఖర్, ఇతర అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- సరస్వతీ అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. పుష్కరాల నాటికి అన్ని అభివృద్ధి, నిర్మాణ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.బుధవారం బాసరలోని ఆలయ ఈవో కార్యాలయంలో పుష్కరాల ఏర్పాట్లు, సరస్వతీ



అమ్మవారి ఆలయ నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పుష్కర ఘాట్ల మరమ్మతులు, నూతన ఘాట్ల నిర్మాణం, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, పిండ ప్రదాన ప్రాంతం, పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రం, భక్తుల పార్కింగ్, వీఐపీ పార్కింగ్ తదితర పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పుష్కరాలకు వచ్చే ప్రముఖుల వసతికి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి పనికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.అనంతరం సరస్వతీ అమ్మవారి ఆలయ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పనుల్లో జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.పుష్కరాల ఏర్పాట్లు, ఆలయ నిర్మాణ పనులను సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ఈఈ సుభాష్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, ఆలయ ఈవో అంజనా దేవి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జడ్చర్లలో తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై పరిశీలన
- నీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు..
- ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

జడ్చర్ల ,సత్యదీపిక ఉదయం :

జడ్చర్ల మున్సిపాలిటీలో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు చేపట్టిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడిన సమయంలో కొన్ని వార్డులకు తాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రత్యామ్నాయ



ఏర్పాట్లను, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతు పనులను ఆయన మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. అలాగే బోరుబావుల పునరుద్ధరణ, పాత తాగునీటి వనరులను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చే పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పటికీ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై
ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా
నవాబు పేట మండలం పోమాల్, తిమ్మాయపల్లి గ్రామాల్లో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

మహబూబ్‌నగర్,సత్యదీపిక ఉదయం :

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.బుధవారం నవాబ్‌పేట మండలంలోని పోమాల్, తిమ్మాయపల్లి గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి పారిశుధ్య పనులు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ముందుగా పోమాల్ గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించిన కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడి పారిశుధ్య నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదని గ్రామస్థులు ఆమె దృష్టికి





తీసుకురావడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిశుభ్రతను ఎ ు ం ు గ ు ఎ ం చ ా ల ని ఆదేశించారు.అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. రెండో తరగతి గదిలో విద్యార్థులకు బోర్డుపై రాసిన తెలుగు అక్షరాలు, పదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఒక విద్యార్థినికి బోర్డుపై రాసిన అక్షరాలు సరిగా కనిపించకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్, వెంటనే కంటి పరీక్షలు నిర్వహించాలని, అవసరమైతే ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం ద్వారా పరీక్షలు చేయించాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. పాఠశాలలోని అన్ని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.గ్రామంలో నీటి సరఫరా పైపులైన్‌లో లీకేజీని గుర్తించిన కలెక్టర్, గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు అందుబాటులో లేకపోవడాన్ని గమనించి అవసరమైన మౌలిక వసతులను తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపకేంద్రానికి వచ్చిన రోగులు, గర్భిణులతో మాట్లాడి వైద్య సేవలు, మందుల లభ్యత, టీకాల కార్యక్రమం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ ఉపకేంద్రం పరిధిలో ఐదు గ్రామాలు ఉన్నాయని సిబ్బంది వివరించగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం వైద్య సేవలు అందించాలని ఆ దే శ ిం చా ర ు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, పోమాల్ గ్రామం గడ్డ కాలనీ లో మూడేళ్ల క్రితం నిర్మించిన అంగన్‌వాడీ భవనం ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగంతో ఫోన్‌లో మాట్లాడి భవనం ప్రారంభానికి నోచుకోకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చర్యలు వెంటనే చేపట్టి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.తదుపరి తిమ్మాయపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను పరిశీలించారు. కేంద్రానికి హాజరవుతున్న పిల్లల సంఖ్య, గర్భిణుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు చిన్నారుల బరువును స్వయంగా పరిశీలించారు. కేంద్రంలో అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. పప్పులు, ఆకుకూరలు, గుడ్లు తదితర పోషకాహార పదార్థాల సరఫరా నిలిచిపోయిందని సిబ్బంది తెలపడంతో సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కారణాలను తెలుసుకున్నారు. పోషకాహార సరఫరాలో అంతరాయం లేకుండా సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ కవిత, ఉప సర్పంచ్ ఆంజనేయులు, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, జి.పి.ఓ రమేష్, వార్డు సభ్యులు సుమలత, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



2బిహెచ్‌కె గృహాలకు అవసరమైన మౌలిక
వసతుల కల్పనపై అధికారులతో సమీక్ష

మహబూబ్‌నగర్,సత్యదీపిక ఉదయం :

లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న 2బిహెచ్‌కె గృహాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్ష లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న 2బిహెచ్‌కె గృహ సముదాయాల్లో అవసరమైన 5మౌలిక వసతుల కల్పనకు సంబంధించి చేపట్టిన పనుల పురోగతి, ప్రస్తుత స్థితిగతులపై



స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (LB) మధుసూదన్ నాయక్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో PD Housing, DEE??, AEలు,మిషన్ భగీరథ EEలు, Dy.EEలు, AEలు, EE (PH), విద్యుత్ శాఖ AEలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2బిహెచ్‌కె గృహ సముదాయాల్లో తాగునీటి సరఫరా,అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం తదితర మౌలిక వసతుల పనుల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు,పురోగతిలో ఉన్న పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులు,అలాగే పనుల పూర్తికి ఎదురవుతున్న సమస్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులకు 2బిహెచ్‌కె గృహాలను పంపిణీ చేసే సమయానికి అన్ని అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యత క్రమంలో వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.గృహాల పంపిణీకి ముందుగానే తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ , ఇతర ప్రాథమిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో గృహ నిర్మాణ పి.డి.ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సాగుచేస్తున్న వ్యక్తి అరెస్ట్

తాండూరు,(సత్యదిపిక ఉదయం)

నెన్నెల మండలం కర్జీ గ్రామంలో గంజాయి సాగు చేస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు వెళ్లి తనిఖీ చేయగా కోట సత్తయ్య అనే వ్యక్తి తన ఇంటి ఆవరణలో నాలుగు (4) గంజాయి మొక్కలను సాగు చేస్తున్నాడు. వెంటనే ఏఈఓ తిరుపతి, పంచాయతీ సెక్రెటరీ దేవేందర్, జిపిఓ ప్రసన్నకుమార్, పోలీస్ సిబ్బంది పంచనామా నిర్వహించి నాలుగు మొక్కలు మొత్తం విలువ రూ. 40000 రూపాయలు స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ.జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ విజయ్ కానిస్టేబుళ్లు ప్రసాద్ వంశీ, హోంగార్డ్ రామరాజు పాల్గొన్నారు.

మినీ ట్యాంక్‌బండ్‌పై ఆకతాయి విధ్వంసం
- 'మన మహబూబ్‌నగర్' సైన్‌బోర్డు ధ్వంసం..
పోలీసులకు మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు
కేసు నమోదు

మహబూబ్‌నగర్,సత్యదీపిక ఉదయం :

మహబూబ్‌నగర్ పట్టణంలోని మినీ ట్యాంక్‌బండ్‌పై గుర్తుతెలియని వ్యక్తి విధ్వంసానికి పాల్పడ్డారు. ఇటీవలే మినీ ట్యాంక్ బండ్ పై ప్రారంభించిన 'మన మహబూబ్‌నగర్' సైన్‌బోర్డు, అలాగే అక్కడ ఏర్పాటు చేసిన ఇతర సైన్‌బోర్డులను ధ్వంసం చేశారు.బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని ఆకతాయి మినీ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన పార్కులో హల్‌చల్ చేస్తూ సైన్‌బోర్డులను ధ్వంసం చేశారు.సంఘటన సి.సి. టి .వి.ఫుటేజీ లో రికార్డ్ అయింది అనంతరం ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులకు నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి ఫిర్యాదు చేశారు.కమిషనర్ ఫిర్యాదు మేరకు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీసులు మినీ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు పట్టణ సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన పార్కులు, సైన్‌బోర్డులు, ఇతర ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం బాధ్యతారాహిత్యమని అధికారులు పేర్కొన్నారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇలాంటి విధ్వంసక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

మహిళా సాధికారతే లక్ష్యంగా కళా అకాడమీ ద్వారా

ఉచిత నైపుణ్య శిక్షణ

- మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి: కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

మహిళా సాధికారతతో పాటు వారిని ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లా కేంద్రంలోని కళా అకాడమీ ద్వారా ఉచితంగా అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.బుధవారం దస్నాపూర్‌లోని కళా అకాడమీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన జాబ్‌మేళా ద్వారా వచ్చిన ఆలోచన, ప్రేరణతో కళా అకాడమీని ప్రారంభించామని తెలిపారు. గత ఐదు నెలలుగా ఈ అకాడమీ ద్వారా మహిళలకు వివిధ అంశాల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు వెల్లడించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో డిజిటల్ నైపుణ్యాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని, మహిళలు కూడా డిజిటల్ మార్కెటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, రెజ్యూమ్ తయారీ వంటి అంశాల్లో నైపుణ్యం సాధించడం ద్వారా ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను పొందవచ్చని సూచించారు. ఈ



నైపుణ్యాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఆర్థిక స్వావలంబనకు దోహదపడతాయని పేర్కొన్నారు.30 రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతి బ్యాచ్‌కు 50 మంది మహిళలను ఎంపిక చేసి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని శిక్షణ సమయాన్ని సాయంత్రం 4 నుంచి 5 గంటల



వరకు మార్పు చేసినట్లు వివరించారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. మహిళలు తమలోని ప్రతిభను వెలికితీసుకుని ఆధునిక నైపుణ్యాలను అలవర్చుకోవాలని, కళా అకాడమీ అందిస్తున్న ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా ప్రిన్సిపల్ సంగీత, కేంద్రే వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

రామారావుపేట గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో

జైపూర్,సత్యదీపిక ఉదయం : జైపూర్ మండలంలోని రామారావుపేట గ్రామపంచాయతీని ఎంపీడీవో శ్రీపతి బాపురావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో వర్షపు నీటి



సంరక్షణ కోసం చేపట్టనున్న పైకప్పు నీటి నిల్వ నిర్మాణ పనులకు ముగ్గుపోశారు. అలాగే బోరుబావుల భూగర్భ జలాల పెంపు కోసం చేపడుతున్న రీఛార్జ్ నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి రాజశేఖర్,ఈసీ రాజమౌళి, పంచాయతీ కార్యదర్శి రజిత, వార్డు సభ్యులు,సీనియర్ మేట్ సురేష్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కరువును ఎదుర్కొనేందుకు గ్రామసభలో తీర్మానం

- నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజలకు అవగాహన

జైపూర్,సత్యదీపిక ఉదయం : జైపూర్ మండలం ఇందారం గ్రామపంచాయతీ పరిధిలో కరువు ప్రభావం, ముందస్తు ఉపశమన చర్యలపై బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వర్షపాతం తగ్గడంతో పంట దిగుబడులు తగ్గడం, తాగునీరు, సాగునీటి కొరత ఏర్పడే అవకాశముందని తెలిపారు. ప్రజలు నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని, బోరుబావులు, మోటార్లను క్రమపద్ధతిలో ఉపయోగించుకోవాలని సూచించారు. ఆరుతడి పంటలు సాగు చేయడంతో పాటు పశువులకు మేత, తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.అనంతరం నీరు, విద్యుత్ పొదుపుపై గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కరువు నివారణ అవగాహన పోస్టర్‌ను సర్పంచ్ మహ్మద్ ఫయాజుద్దీన్, ఎంపీడీవో శ్రీపతి బాపురావు ఆవిష్కరించారు. గ్రామస్తులతో పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో వర్షపు నీటి సంరక్షణ గుంతకు ముగ్గ వేసి, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.



గిరిజనుల సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలి







- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్

ఆదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో అమరజీవి కుంరం సూరు 29వ వర్ధంతి వేడుకలను ఐటీడీఏ ఆధ్వర్యంలో బుధవారం ఉట్నూర్ మండలం కొలం గూడ





గ్రామంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్, ఎంపీ గోడం నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఐటీడీఏ పీవో మంద మకరందు, సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు కుంరం సూరు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలని పిలుపునిచ్చారు. భూ సమస్యలు, అటవీ హక్కుల గుర్తింపునకు సంబంధించి కోర్ ఏరియాలు, భూమి కేటాయింపులు, అటవీ ప్రాంత హక్కులపై అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, ఫారెస్ట్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి గిరిజన బిడ్డలకు సకాలంలో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. గిరిజనులు తమకు లభించిన చట్టపరమైన హక్కులను, కోర్టుల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో కొలమ్ జాతికి చెందిన సుమారు 7,000 కుటుంబాలు ఉన్నాయని, 9 అంశాల ద్వారా పీఎం జన్మన్ పథకాన్ని నమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజనుడికి అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇండ్ల నిర్మాణాలు, పోడు భూముల సమస్యలు, అలాగే ఆర్‌వోఎఫ్‌ఆర్ చట్టంలోని కొలమ్, నివాసం, కమ్యూనిటీ అనే మూడు రకాల హక్కులపై ప్రత్యేక దృష్టి సారించామని, త్వరలోనే అర్హులైన వారికి తగిన ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. గిరిజనులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కేంద్రంలో ప్రత్యేక ఆధార్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, విద్యార్థులు విద్య, ఉద్యోగ రంగాల్లో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.

ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను అనుసరించాలని, వాటిని భావితరాలకు అందజేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా చదువుపై శ్రద్ధ వహించి ఉన్నతంక స్థిరపడాలని సూచించారు.

ఐటీడీఏ పీవో మంద మకరందు మాట్లాడుతూ, ఐటీడీఏ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి కూలీలకు రావలసిన బకాయిల కోసం సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందని, త్వరలోనే బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఉపాధి పనుల దినాలు తక్కువగా ఉన్నప్పటికీ ప్రస్తుతం మెరుగైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, గ్రామాల్లో ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఐటీడీఏ అధికారులు, రెవెన్యూ, ఫారెస్ట్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల అధికారులు, సంఘ నాయకులు, కొలమ్ కుల బాంధవులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



విద్యా ప్రమాణాల పెంపునకు ప్రత్యేక చర్యలు

వెనుకబడిన విద్యార్థుల కోసం 'సంకల్ప్' కార్యక్రమం ప్రారంభం.జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, మోడల్ స్కూల్, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో 'యూడైస్ ప్లస్', పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యూడైస్ ప్లస్‌లో నిర్దేశించిన 70 డొమైన్‌లకు సంబంధించిన 600 మార్కుల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, కచ్చితమైన సమాచారాన్ని పొందుపరచాలని



ఆదేశించారు.ఇదిలా ఉండగా, ప్రాథమిక పాఠశాలల్లో చదువులో వెనుకబడిన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కలెక్టర్ ప్రత్యేకంగా రూపొందించిన 'సంకల్ప్' కార్యక్రమాన్ని గురువారం నుంచి జిల్లావ్యాప్తంగా ప్రారంభించనున్నారు. పది రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. తెలుగులో గుణింతాలు చదవడం, ఆంగ్లంలో పదాలను ధారాళంగా చదవడం, గణితంలో సంఖ్యలను గుర్తించడం వంటి ప్రాథమిక నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. రెండో తరగతి విద్యార్థులు 99 వరకు, ఐదో తరగతి విద్యార్థులు 999 వరకు సంఖ్యలను గుర్తించేలా శిక్షణ ఇచ్చి వారి సామర్థ్యాలను పరీక్షించనున్నారు. విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించి, చదువులో వెనుకబడిన వారిని విద్యా ప్రమాణాల్లో ముందుకు తీసుకురావడమే సంకల్ప్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ భాస్కర్, డీఈఓ మాధవి, సెక్టోరల్ అధికారులు లక్ష్మణ్, రఘురమణ, తిరుపతి, సరిత, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

చింతగూడ రహదారిపై
రైతుల రాస్తారోకో

సత్య దీపిక ఉదయం, జన్నారం :

జన్నారం మండలం చింతగూడ రహదారిపై బుధవారం ఆ గ్రామానికి చెందిన రైతులు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేశారు. ఈనెల 7 నుండి కడెం ప్రాజెక్టు నుండి సాగునీరును నిలిపివేస్తామని కడెం నీటిపారుదల శాఖ అధికారులు ప్రకటించడంతో రైతులు రోడ్డుపై రాస్తారోకోకు పూనుకున్నారు. చేతికొచ్చిన పంట నేలమట్టం అయ్యే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తమ బాధలను అర్థం చేసుకొని కడెం నీటిని నిలిపివేయవద్దని డిమాండ్ చేశారు. తమ బాధలను బేఖాతరు చేస్తే చూస్తూ ఊరుకోకుండా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు. రహదారిని దిగ్బంధం చేయడంతో ఇరువైపుల వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి రాస్తారోకో విరమింప చేశారు. ఈ రాస్తారోకో లో రైతులు నాసాని రాజన్న, సుతారి వినయ్ కుమార్, ఆరె శిరీష్, మల్లేష్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి చింతగూడ వ్యక్తి ఆత్మహత్య

సత్య దీపిక ఉదయం, జన్నారం : జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న బాదావత్ రాజ్య నాయక్ (42) అనే వ్యక్తి గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు. గత కొన్ని రోజులుగా రాజ్య నాయక్ ఆటోను నడుపుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్న క్రమంలో అతని ఆటోకు రిపేరు రావడంతో అప్పులు చేసి మరో రెండు ఆటోలు కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నెల రోజుల క్రితం రాజ్య నాయక్ కు చెందిన ఆటో బోల్తా పడగా ఆటోను బాగు చేసుకోలేక చేసిన అప్పులు తీర్చలేక, కుటుంబాన్ని పోషించుకోలేక, బాధపడుతూ మనస్థాపానికి గురై ఈనెల 3న రాత్రి సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగి సమీపంలో గల గోదావరి ఒడ్డున పడి ఉన్నాడని సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు హుటా హుటినా అక్కడికి వెళ్లి రాజ్య నాయక్ ను జన్నారంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లి పరీక్షలు జరపగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్పించిన తర్వాత వైద్యులు పరీక్షలు జరపగా బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో రాజ్య నాయక్ మృతి చెందినట్లు వైద్యులు చెప్పారని మృతుడి భార్య బాదావత్ కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకల్లో
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్

జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా వాసులు

అదిలాబాదు టౌన్,సత్యదీపిక ఉదయం :



గుజరాత్‌లోని ఏకతా నగర్‌లో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఘనంగా నిర్వహించిన జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్ నామినేట్ చేయబడిన వివిధ రంగాల ప్రముఖులు హాజరై, సర్దార్ పటేల్‌కు నివాళులర్పించారు.ఈ పర్యటనలో ప్రాజెక్ట్ మేనేజర్ (సీసీడీ) విఠల్ రావు కుమ్ర, బోరెగావ్ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్, కైలాటగూడ సర్పంచ్ కనక సత్యనారాయణ, ఉట్నూర్ మండలం మత్తడి గూడ సర్పంచ్ ఆత్రం తిరుపతి, జైనథ్ మండలం వీఓ లీడర్ మంజుషా, ఆదిలాబాద్ జిల్లా పరిషత్ హైస్కూల్ సైన్స్ టీచర్ జబాడే రవి, బజార్హత్నూర్ మండలం జాతర్ల స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మడవి కృష్ణ, జాతర్ల స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థి రాథోడ్ రవి, జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి సమిత్ పాటిల్ తదితరులు ఈ బృందంలో ఉన్నారు. ఈ పర్యటన విజయవంతమైందని కలెక్టర్ కు బృంద సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా తమకు అవకాశం కల్పించినందుకు గాను సభ్యులందరూ బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం ఆవరణలో మర్యాద పూర్వకంగా కలిసి కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఇంద్రవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తామని
రూ.18 లక్షల వసూలు

- సింగరేణి ఉద్యోగం పేరుతో నిరుద్యోగికి మోసం..

ముగ్గురిపై కేసు

జైపూర్,సత్యదీపిక ఉదయం :

సింగరేణి సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ ఓ నిరుద్యోగి నుంచి రూ.18 లక్షలు తీసుకుని మోసగించిన ఘటన జైపూర్ మండలంలో చోటుచేసుకుంది. ఇందారం గ్రామానికి చెందిన అప్పన్న అనే యువకుడు ఉద్యోగ ప్రయత్నాల్లో ఉండగా, ఎల్ల భీమయ్య, ఎల్ల రంజిత్‌రెడ్డి, సలీం అనే ముగ్గురు వ్యక్తులు తమకు సింగరేణిలో పరిచయాలు ఉన్నాయని ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.వారి హామీతో విడతల వారీగా రూ.18 లక్షలు చెల్లించినప్పటికీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో పాటు డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితుడు ఆరోపించాడు. దీంతో జైపూర్ పోలీసులను ఆశ్రయించగా, ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.